E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో

పని చేయుటకు నియోజకవర్గాలవారీగా

విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387

PUBLISHED: TELANGANA సంపుటి :01 సంచిక :167 మంగళవారం 26 మే 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

## మహిళా సంఘాలకు

# సీఎం రేవంత్ గుడ్‌న్యూస్

- రూ.10 లక్షల వడ్డీ లేని రుణాలు -- 8 వేల ఇందిరా మహిళా శక్తి భవనాలకు శంకుస్థాపన


2 లో

**న్యూస్ డెస్క్,25 మే (తెలుగు గళం ):**

హైదరాబాద్‌లో జరిగిన మహిళా వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు పలు కీలక హామీలు ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా బలపడితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు ఇప్పించే పూర్తి బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు.

రాష్ట్రంలోని మహిళా సంఘాలకు ఇప్పటివరకు రూ.60 వేల కోట్లకు పైగా రుణాలు అందించామని సీఎం వెల్లడించారు. వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు గోడౌన్‌ల నిర్మాణానికి స్థలాలు కేటాయిస్తామని చెప్పారు. మహిళా సంఘాల ఉత్పత్తులకు ప్రత్యేక బ్రాండ్ వాల్యూ తీసుకురావాలని సూచించారు.

ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 8 వేల ఇందిరా మహిళా శక్తి భవనాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందిరా మహిళా శక్తి భవన్ ఫౌండేషన్ ప్రోగ్రాం కార్యక్రమంలో సీఎం వర్చువల్‌గా శంకుస్థాపనలు చేశారు. అనంతరం జిల్లాల కలెక్టరేట్లలో మహిళా సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి నిర్వహించారు.

## కోటి మంది మహిళలను

### కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం


2 లో

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఒకప్పుడు చిన్న పొదుపు సంఘాలుగా ప్రారంభమైన స్వయం సహాయక సంఘాలే నేడు తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు.

- కాంగ్రెస్ రాజ్యంలో కట్టింది శూన్యం.. కూల్చింది వేల ఇళ్లు
- 2028లో మళ్లీ కేసీఆరే సీఎం
- దొంగ గ్యారంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేశారు
- కాంగ్రెస్ హామీలు అన్నీ గాల్లో కలిశాయి"
- 24 గంటల కరెంట్ ఇచ్చింది బీఆర్ఎస్.. కష్టాలు తెచ్చింది కాంగ్రెస్"
- బస్తీ దవాఖానాల నుంచి ఫ్లైఓవర్ల వరకు.. అన్నీ కేసీఆర్ విజన్"
- ప్రజల చుట్టూ తిరిగిన వారికే టికెట్లు" -- పార్టీ నేతలకు కేటీఆర్ సందేశం

## హైదరాబాద్‌లో ఒక్క ఇందిరమ్మ ఇల్లు చూపిస్తే

# శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా



**న్యూస్ డెస్క్,25 మే (తెలుగు గళం ):**

హైదరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇందిరమ్మ ఇల్లు నిర్మించి చూపిస్తే తాను శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే .టీ.రామ రావు సంచలన సవాల్ విసిరారు. కూకట్‌పల్లి నియోజకవర్గ సమావేశంలో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు పూర్తి భద్రత కల్పించామని, ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి జీవో 58, 59 కింద పట్టాలు ఇచ్చి సుమారు రెండున్నర లక్షల మందికి న్యాయం చేశామని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కే .చంద్రశేఖర్ రావు పాలనను ప్రశంసించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలనలో హైదరాబాద్‌లో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని, కానీ వేలాది ఇళ్లను కూల్చివేసిందని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో శనివారం, ఆదివారం కూడా ఇళ్లను కూల్చివేస్తున్నారని మండిపడ్డారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ఇంటికి హైడ్రా అధికారులు నోటీసులు ఇవ్వడంతో భయంతో ఆమె ఆత్మహత్య చేసుకుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల తీవ్రతకు నిదర్శనమని అన్నారు.


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన ఆయన, "ఇళ్లు కట్టాల్సిన ప్రభుత్వం ఇళ్లు కూల్చుతోంది" అని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీలు పూర్తిగా విఫలమయ్యాయని, పెన్షన్లు, ఆర్థిక సాయాలు, మహిళా హామీలు అన్నీ నిలబడలేదని అన్నారు.

కల్యాణ లక్ష్మీ, తులం బంగారం వంటి హామీలను గుర్తుచేస్తూ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అలాగే కేసీఆర్ హయాంలో 24 గంటల విద్యుత్, తాగునీరు, వ్యవసాయం, పరిశ్రమలకు నిరంతర కరెంటు సరఫరా జరిగిందని తెలిపారు.

మిగతా 2లో ..

## పాతాళానికి తొక్కేశారు

### : జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు ఫైర్


2 లో

**న్యూస్ డెస్క్,25 మే (తెలుగు గళం ):** వైఎస్ జగన్ ప్రభుత్వం కమీషన్ల కోసం పారిశ్రామికవేత్తలను వేధించిందని, తద్వారా అభివృద్ధిని పూర్తిగా పాతాళానికి తొక్కేసిందని మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపించారు. టెక్కలి నియోజకవర్గం చీపుర్లపాడు లో రూ.10.51 కోట్లతో నిర్మించనున్న MSME పార్కుకు ఆయన శంకుస్థాపన చేశారు.

# ప్రపంచానికే డేటా హబ్‌గా విశాఖ

**న్యూస్ డెస్క్,25 మే (తెలుగు గళం ):**

ప్రపంచానికే డేటా హబ్‌గా విశాఖ తయారుకాబోతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ 2026కు హాజరైన చంద్రబాబు ప్రసంగించారు. "స్టీల్ సిటీ, అల్యూమినియం సిటీ, రేర ఎర్త్ మెటల్స్ హబ్‌గా తయారవుతున్నాం. మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ డిసెంబర్ నాటికి వస్తుంది. క్వాంటమ్ కంప్యూటర్లు తయారు చేసే దిశగా అమరావతి సిద్ధమవుతోంది. 5వ జనరేషన్ ఫైటర్ జెట్ 36 రోజుల్లో తీసుకొచ్చాం. పుట్టపర్తి నుంచి బెంగళూరు వరకూ డిఫెన్స్ హబ్‌గా తయారవుతుంది. విమాన తయారీలో ఆన్సిలరీ కేంద్రంగా తయారవుతుంది. కలెక్టర్లు ఎన్ని MSME పార్కులు తెస్తారు అనే దానిపై పోటీ పెట్టాం. 60 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు, 40 వేల కోట్ల ప్రభుత్వ పెట్టుబడులతో రాయలసీమని ఆర్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నాం.


2 లో

## మెగా డీఎస్సీనా?

# దగా డీఎస్సీనా?

### చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జగన్

**న్యూస్ డెస్క్,25 మే (తెలుగు గళం ):**

డీఎస్సీపై చంద్రబాబు ప్రభుత్వాన్ని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్.జగన్ ప్రశ్నించారు. "మీరు నిర్వహించింది మెగా డీఎస్సీనా? లేక ఉద్యోగార్థులను మోసం చేసిన దగా డీఎస్సీనా? పారదర్శకత ఎక్కడ ఉంది?" అని నిలదీశారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు.

1. పేపర్లు లీక్.. డేటా డిలీట్.. మెరిట్ లిస్టు మాయం.. దీనిపై మీ సమాధానం ఏమిటి?


2 లో

## కాక్రోచ్ జనతా పార్టీకి

# భారీ ఊరట

- సుప్రీంకోర్టులో తక్షణ విచారణ నిరాకరణ
- పిటిషన్‌ను అత్యవసరంగా స్వీకరించలేమన్న ధర్మాసనం
- భావోద్వేగంగా చూడొద్దని సూచన

2 లో




## 'మిషన్ మోడ్ కాదు..

# కమిషన్ మోడ్'..

### సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు


2 లో

**న్యూస్ డెస్క్,25 మే (తెలుగు గళం ):**

సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలోని ఐకేపీ కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు పరిస్థితులను మాజీ మంత్రి టీ . హరీష్ రావు పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. యూరియా సరఫరా, సాగునీరు, విద్యుత్, పండిన ధాన్యం కొనుగోలు వంటి అన్ని అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. "రైతులు ఇంతగా బాధపడుతున్న పరిస్థితి ఇదే మొదటిసారి" అని వ్యాఖ్యానించారు.ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం స్పష్టత లేకుండా వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు.

## కృష్ణా జలాలపై తెలంగాణ-కర్ణాటక

# కీలక చర్చలు

### సమన్వయంతోనే నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం: మంత్రి ఉత్తమ్


2 లో

**న్యూస్ డెస్క్,25 మే (తెలుగు గళం ):**

కృష్ణా జలాల వినియోగం, తాగు మరియు సాగునీటి అవసరాలపై తెలంగాణ--కర్ణాటక రాష్ట్రాల మధ్య కీలక చర్చలు జరిగాయి. తెలంగాణ ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , కర్ణాటక ఇరిగేషన్ మంత్రి డి.కే శివకుమార్ తరపు ప్రతినిధులతో సోమవారం సమావేశమై అంతర్రాష్ట్ర జల అంశాలపై విస్తృతంగా చర్చించారు.

## హైదరాబాద్‌లో ఒక్క ఇందిరమ్మ ఇల్లు చూపిస్తే
# శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలు, టీ-హబ్ డయాగ్నోస్టిక్ సెంటర్లు ఏర్పాటు చేశామని, నగరానికి నాలుగు వైపులా టిమ్స్ పేరుతో 4 వేల పడకల ఆస్పత్రులు నిర్మించామని కేటీఆర్ వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఈ ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్‌లకే పరిమితమైందని విమర్శించారు.

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం దివాళా తీసిందని, నిర్మాణ రంగ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. సెంట్రింగ్ కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

పార్టీ సంస్థాగత బలోపేతంపై మాట్లాడుతూ కూకట్‌పల్లిలో 15 డివిజన్లకు కొత్త అధ్యక్షులను నియమిస్తామని తెలిపారు. జూన్‌లో డిజిటల్ సభ్యత్వ నమోదు ప్రారంభిస్తామని, సర్‌పై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

తెలంగాణలో 3.39 కోట్ల ఓటర్లు, 35,985 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని గుర్తుచేస్తూ ప్రతి ఓటు కీలకమని అన్నారు. "నా పోలింగ్ బూత్ నా బాధ్యత" అనే నినాదంతో కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు.

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని, 2028లో మళ్లీ కే .చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## మహిళా సంఘాలకు సీఎం రేవంత్ గుడ్‌న్యూస్

మొదటి పేజీ తరువాయి

ఆడబిడ్డల అండతోనే తమ ప్రభుత్వం ఏర్పడిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు. ఈ పథకాన్ని అడ్డుకునేందుకు కొందరు కుట్రలు చేశారని విమర్శించారు. ఆటో డ్రైవర్లు, కార్మికులను రెచ్చగొట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై అపోహలు సృష్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

29 నెలల్లో మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆర్టీసీకి రూ.10 వేల కోట్లు చెల్లించామని సీఎం వెల్లడించారు. మహిళలను బస్సుల యజమానులుగా మార్చామని వ్యాఖ్యానించారు. అలాగే మహిళలు కూడా పెట్రోల్ బంకులు నిర్వహించే స్థాయికి ఎదగాలని ఉద్దేశంతో అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.

రైతులను దళారులు, వ్యాపారులు మోసం చేస్తున్న పరిస్థితులకు చెక్ పెట్టేందుకు ఇకపై మహిళా సంఘాల వద్దే ధాన్యం నిల్వ చేసే విధానాన్ని తీసుకొస్తామని తెలిపారు. మహిళా సంఘాలు రైస్ మిల్లులు, గోడౌన్‌లు, సూపర్ బజార్లు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తూ, ఇందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం స్పష్టం చేశారు.

## పాతాళానికి తొక్కేశారు

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. అధికారంలో ఉండగా "నాకెంత.. నీకెంత" అంటూ దోచుకున్న ఆ 'గొడ్డలి పార్టీ'కి ప్రజాస్వామ్యంలో ప్రజలే బుద్ధి చెప్పారని అచ్చెన్న విమర్శించారు. రాబోయే రోజుల్లో ఆ పార్టీని శాశ్వతంగా పాతాళానికి పంపడం ఖాయమన్నారు.

ఆనాడు విశాఖ ఉక్కును నిర్వీర్యం చేసి, ఆ భూములను ఆక్రమించుకోవాలని చూస్తే.. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు కేంద్రంతో మాట్లాడి రూ.15 వేల కోట్లు మంజూరు చేయించి ఉక్కు పరిశ్రమను కాపాడుతున్నారని అచ్చెన్న పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో కేవలం 23 నెలల్లోనే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించామని చెప్పారు. గూగుల్, రిలయన్స్ వంటి దిగ్గజాలు ఏపు వైపు చూస్తున్నాయన్నారు.యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే తమ ప్రథమ ప్రాధాన్యమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

2029 నాటికి 100% పూర్తి చేస్తాం

"శ్రీకాకుళం జిల్లాలో వలసలను అరికట్టేందుకు, స్థానికంగానే ఉపాధి కల్పించేందుకు పరిశ్రమల స్థాపన ఎంతో అవసరం. జిల్లా ప్రగతిని అడ్డుకునే స్వార్థపరుల మాటలు నమ్మకుండా, ప్రజలంతా పరిశ్రమల ఏర్పాటుకు సహకరించాలి. అలాగే నియోజకవర్గ తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.620 కోట్లు మంజూరు చేశాం. జిల్లా ప్రజల 60 ఏళ్ల సుదీర్ఘ కల అయిన 'నేరడి బ్యారేజీ'ని సీఎం చంద్రబాబు పట్టుదల, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో 2029 నాటికి 100% పూర్తి చేసి, ప్రతి బీడు భూమికి సాగునీరందించి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం." అని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

## మెగా డీఎస్సీనా? దగా డీఎస్సీనా?

మొదటి పేజీ తరువాయి

2. మా హయాంలో ఇచ్చిన డీఎస్సీని రద్దు చేసి.. ఉద్దేశ పూర్వకంగా ఆలస్యం చేసి.. కొత్తగా మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చి, దాన్ని పబ్లిసిటీకి వాడుకుని, తీరా పరీక్షల్లో మీరు చేసిన నిర్వాకాలు, స్కామ్‌లతో ఉద్యోగార్థులకు ద్రోహం చేయలేదా?

3. మీ సుపుత్రుడి శాఖలో లీకులతో సాగిన "డార్క్ ఆపరేషన్"ను ఎందుకు దాచిపెడుతున్నారు?

4. పరీక్ష నిర్వహణలో చురుగ్గా పాల్గొన్న SCERT అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి మొదటి ర్యాంకు ఎలా వచ్చింది?

5. ఆ తర్వాత ఆ వివరాలను డేటాబేస్ నుంచి ఎందుకు డిలీట్ చేశారు? మెరిట్ లిస్టులను ఎందుకు దాచారు? టాపర్ వివరాలను ఎందుకు తొలగించారు?

6. సెలెక్ట్ అయిన వారికి మాత్రమే నేరుగా మెసేజ్‌లు ఎందుకు పంపారు? కలెక్టర్ కార్యాలయాల్లో ఎంపికైన వారి జాబితాలు ఎందుకు పెట్టలేదు?

7. రూ.15 లక్షలకు "స్పోర్ట్స్ కోటా" పోస్టుల బేరసారాలా? మీ పార్టీకి చెందిన నాయకుడే ఈ డీల్స్ కుదిర్చిన మాట వాస్తవం కాదా? ఎప్పుడూ క్రీడా మైదానంలో అడుగు పెట్టని వాళ్లకి కూడా ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చిన మాట వాస్తవం కాదా? ఇంటికే పిలిచి డీల్స్ చేస్తారా? రిక్రూట్‌మెంటా? లేక వేలం పాటా? ప్రతిభ ఉన్న ఉద్యోగార్థుల మాటేమిటి.

8. టెట్ కన్వీనర్‌గా ఉన్న అధికారే డీఎస్సీ పరీక్షకూ కన్వీనర్ అయినప్పటికీ, ఉన్నపళంగా టెట్ కన్వీర్‌ను తొలగించి విద్యా శాఖలోని జాయింట్ డైరెక్టర్‌ను డీఎస్సీ కన్వీనర్‌గా ఎందుకు పెట్టారు? దీనివెనుక మతలబు ఏంటి?

9. మెగా డీఎస్సీ.. మెగా లీక్.. మెగా అవినీతి... దీనికి బాధ్యత వహిస్తూ లోకేష్‌ను పదవినుంచి తప్పించి, వెంటనే సీబీఐ దర్యాప్తును కోరండి. ప్రతిభ చూపిన అభ్యర్థులకు న్యాయం చేయండి. మీలో ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా..!" అని జగన్ ప్రశ్నించారు.

## ప్రపంచానికే డేటా హబ్‌గా విశాఖ

మొదటి పేజీ తరువాయి

గోవాకు మించిన ప్రదేశం సూర్యలంక టూరిజం హబ్‌గా తయారవుతుంది. పోలవరం పూర్తైన తర్వాత పాపికొండలు నుంచి భద్రాచలం టూరిజం పుంజుకుంటుంది. అలాగే గండికోట లాంటి బెస్ట్ ప్లేస్‌లు మనకున్నాయి. జ్యోతిర్లింగం సహా పలు ప్రదేశాలు పెట్టుబడికి అవకాశం ఉన్నవే. ఖనిజ వనరులున్నాయి... పరిశ్రమలకు అవకాశం ఇస్తాం. 23 లక్షల మందికి ఉద్యోగాలు తెచ్చిన ఘనత ఒక్క ఎన్డీఏకే దక్కింది." అని పేర్కొన్నారు.

"లక్షమంది డ్వాక్రా సభ్యులను చూశాం. స్టార్టప్ సంస్కృతిని తీసుకొస్తున్నాం. ఏపీ నుంచి వంద యూనీకార్న్ సంస్థలు ఏర్పాటు చేయాలని లక్ష్యం. 42 పారామీటర్లతో డేటా కలెక్ట్ చేస్తున్నాం. విలేజ్ టూ గ్లోబల్ మార్కెట్ మా లక్ష్యం. ఒక పరిశ్రమ వ్యర్థం మరో పరిశ్రమకు ముడి సరుకు. ఒప్పందాలు కేవలం పెట్టుబడికే పరిమితం కాదు. ప్రపంచంలో ఉండే స్కిల్స్‌ను తెచ్చి దానిని యువతకు అందించాలని చూస్తున్నాం. డీమ్డ్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసి ప్రైవేట్ సెక్టర్‌ను పూర్తిగా ఇన్వాల్వ్ చేస్తున్నాం. BITS PILANI లేటెస్ట్ క్యాంపస్ అమరావతిలో వస్తోంది. లేటెస్ట్ టెక్నాలజీ పైన ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నాం. GEN Alpha, GEN Z, టీనేజర్స్ ఉన్నారు. GEN Alpha, GEN Z లు బెస్ట్ ఏజ్.. మీకు ఆసక్తి, ఆశయాలు చెప్పండి. ఇష్టపడి పని చేస్తే కష్టం ఉండదు. టెక్నాలజీతో పాటు ఆధ్యాత్మిక దృక్పథం అవసరం. ఏపీని దేశంలోనే అత్యుత్తమ స్కిల్ నాలెడ్జ్ హబ్‌గా తయారు చేశాం. పలు రీజియన్‌లుగా రాష్ట్రాన్ని తయారు చేస్తున్నాం." అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## 'మిషన్ మోడ్ కాదు.. కమిషన్ మోడ్'..

మొదటి పేజీ తరువాయి



మొదట 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పి, ఇప్పుడు 70 లక్షల మెట్రిక్ టన్నులకే పరిమితం కావడం సరైంది కాదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టకుండా, కేంద్రంతో మాట్లాడి పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో కోటి మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి ఉంటే, 70 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేస్తే మిగిలిన ధాన్యాన్ని రైతులు ఏమి చేయాలని ప్రశ్నించారు. సిద్దిపేట నియోజకవర్గంలో క్వింటాల్‌కు ఐదు కిలోల వరకు తరుగు తీస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి కనికరం లేదని హరీశ్‌రావు విమర్శించారు. రోహిణి కార్తె ప్రారంభమైనప్పటికీ రైతులు ఇంకా ధాన్యం కళ్లాల్లోనే ఉంచుకుని ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం కేవలం 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేసిందని తెలిపారు.

ధాన్యం కుప్పల వద్దే రైతులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 12 మంది రైతులు మృతి చెందినట్లు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై వ్యక్తిగత విమర్శలు చేసిన హరీశ్‌రావు, "మిషన్ మోడ్‌లో ధాన్యం కొనుగోలు చేస్తామని చెబుతున్నారు.. కానీ ఇది మిషన్ మోడ్ కాదు, కమిషన్ మోడ్" అని విమర్శించారు. రైతుబంధు నిధుల విషయంలో కూడా ప్రభుత్వం హామీలు నిలబెట్టుకోలేదని ఆరోపించారు.

రాబోయే రోజుల్లో పరిస్థితిలో మార్పు రాకపోతే స్వయంగా కలెక్టరేట్ ఎదుట నిరవధిక ధర్నా చేపడతానని, వేలాది మంది రైతులతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు.

## కాక్రోచ్ జనతా పార్టీకి ఊరట

మొదటి పేజీ తరువాయి




సోషల్ మీడియాలో విస్తృతంగా ట్రెండ్ అవుతున్న 'కాక్రోచ్ జనతా పార్టీ' ఆన్లైన్ క్యాంపెయిన్లపై సీబీఐ విచారణ కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశాన్ని భావోద్వేగంగా చూడకూడదని న్యాయవాదులకు సూచించింది.

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంతి నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం ఈ పిటిషన్‌పై స్పందించింది. న్యాయవాది రాజేశ్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారణకు తీసుకోవాలని అభ్యర్థించగా, "ఇందులో తక్షణ అత్యవసర పరిస్థితి లేదు, తర్వాత పరిశీలిస్తాం" అని కోర్టు పేర్కొంది.

వివాదానికి కారణమైన వ్యాఖ్యలు

ఈ వివాదం మే 15న జరిగిన ఒక కేసు విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలతో మొదలైంది. నకిలీ డిగ్రీలు, తప్పుడు అర్హతలతో కొందరు వృత్తిలోకి వస్తున్నారని వ్యాఖ్యానించినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో ఈ చర్చ ప్రారంభమైంది. తర్వాత సీజేఐ తన వ్యాఖ్యలు నిరుద్యోగ యువతను ఉద్దేశించి కాదని స్పష్టం చేశారు.

అయినప్పటికీ ఆ వ్యాఖ్యలపై వ్యంగ్యంగా స్పందిస్తూ విదేశాల్లో ఉన్న భారత సంతతికి చెందిన అభిజీత్ దీప్కే 'కాక్రోచ్ జనతా పార్టీ' పేరుతో ఒక డిజిటల్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమం సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయింది.

పిటిషనర్ల వాదనలు

న్యాయవాదులు కోర్టు వ్యాఖ్యలను కత్తిరించి మీమ్స్‌గా మారుస్తూ కొందరు వాణిజ్య ప్రయోజనాలు పొందుతున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్యాంపెయిన్ వెనుక ఉన్న నకిలీ న్యాయవాదులు, నకిలీ డిగ్రీల హోల్డర్లపై సీబీఐ విచారణ జరపాలని కోరారు.

మరో న్యాయవాది ఈ ప్రచారం న్యాయవ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీస్తోందని కోర్టుకు తెలిపారు.

సుప్రీంకోర్టు స్పష్టీకరణ

ఈ అంశాన్ని అత్యంత సీరియస్ లేదా అత్యవసరంగా చూడాల్సిన అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రస్తుతానికి తక్షణ విచారణ అవసరం లేదని పేర్కొంటూ పిటిషన్‌ను తదుపరి విచారణకు వాయిదా వేసింది.

రాజకీయ రంగు పులుముకున్న వివాదం

ఇదే సమయంలో ఈ వివాదం రాజకీయ రంగు పులుముకుంది. 'కాక్రోచ్ జనతా పార్టీ' ఖాతా నిలిపివేతపై కేంద్ర ప్రభుత్వం చర్యలను ప్రతిపక్షాలు విమర్శించాయి. కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ స్పందిస్తూ, యువత భావోద్వేగాలను అణచివేయడం సరైంది కాదని వ్యాఖ్యానించారు.

ప్రస్తుతం ఈ వ్యవహారం సోషల్ మీడియా ఉద్యమం నుంచి న్యాయస్థానం వరకు చేరి దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

వారం రోజుల పాటు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళా వారోత్సవాల సందర్భంగా మంత్రి హైదరాబాద్‌లోని ప్రజాభవన్ నుంచి వీడియో సందేశాన్ని విడుదల చేశారు.

ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఇది మహిళా శక్తి మహోత్సవ కార్యక్రమమని, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ యాత్ర అని పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే మహిళా వారోత్సవాలు కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, మహిళల శక్తి, సామర్థ్యాలు, ఆత్మవిశ్వాసం, సాధికారతను ప్రపంచానికి చాటి చెప్పే మహోత్సవమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం మహిళలను కేవలం లబ్ధిదారులుగా కాకుండా పారిశ్రామికవేత్తలుగా, ఉపాధి సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతోందని వివరించారు. మహిళా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఆర్థిక స్వావలంబనకు బలమైన తోడ్పాటు అందిస్తున్నామని చెప్పారు.

క్యాంటీన్లు, సోలార్ ప్లాంట్లు, సెంట్రింగ్ యూనిట్లు, ఇటుకల తయారీ కేంద్రాలు వంటి రంగాల్లో మహిళలు ముందంజలో నిలుస్తుండటం ఆనందంగా ఉందన్నారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆదాయ వనరులు సృష్టించుకునే దిశగా ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతనిస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు సమావేశాలు నిర్వహించుకునేందుకు 8 వేల మహిళా భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసినట్లు వెల్లడించారు. కోటి చీరల పంపిణీతో పాటు రూ.60 వేల కోట్లకు పైగా బ్యాంక్ లింకేజీ ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక బలం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఆడబిడ్డ బలపడితే కుటుంబం బలపడుతుందని, కుటుంబం బలపడితే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా వారోత్సవాలను ప్రతి మహిళ తన ఆత్మగౌరవ పండుగగా భావించి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క కోరారు.

# కేంద్ర విధానాల వల్ల రైతాంగం కష్టాల్లో పడింది: మంత్రి తుమ్మల



దేశంలో అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. వరిధాన్యం కొనుగోళ్లలో జాప్యానికి కేంద్ర ప్రభుత్వ విధానాలే ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో ఏర్పడిన సంక్షోభం కారణంగా గన్నీ బ్యాగులు కూడా అందుబాటులో లేకపోవడం పరిస్థితి తీవ్రతను చూపుతోందన్నారు.

సోమవారం యాతాలకుంట టన్నెల్ పనులను పరిశీలించిన అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డీజిల్ సరఫరాలో సమస్యల కారణంగా రవాణా వ్యవస్థ కూడా దెబ్బతిన్నదని పేర్కొన్నారు. రైతుల సమస్యలపై మాట్లాడే హక్కు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు లేదని విమర్శించారు.

తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, ఇంకా కొనుగోళ్లు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించాలన్నది తన చిరకాల కోరిక అని మంత్రి తుమ్మల తెలిపారు. గోదావరి పరీవాహక ప్రాంతం ఎక్కువగా ఉన్నప్పటికీ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగునీరు అందలేదని గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే ఖమ్మానికి గోదావరి జలాలు అందించాల్సిన అవసరాన్ని అప్పటి ముఖ్యమంత్రికి వివరించానని చెప్పారు.

నల్గొండ ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు ఎత్తిపోతల పథకాల ద్వారా నీరు అందించినట్లు పేర్కొంటూ, గోదావరిపై తొలి దేవాదుల ప్రాజెక్టును ప్రారంభించామని గుర్తుచేశారు.

1998లో గోదావరిపై దుమ్ముగూడెం ఎత్తిపోతల ప్రతిపాదన తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. అయితే గత ప్రభుత్వాల్లో పలు పనులు పంప్‌హౌస్ నిర్మాణాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం యాతాలకుంట టన్నెల్ ద్వారా సత్తుపల్లి ట్రంక్‌కు నీరు అందించనున్నట్లు వెల్లడించారు.


కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కూడా ఈ టన్నెల్ పనులపై నిర్ణయం తీసుకోలేదని విమర్శించిన మంత్రి, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. రాజీవ్ లింక్ కెనాల్‌కు సీఎం అనుమతి ఇవ్వడంతో ఆరు నెలల్లో పనులు పూర్తి చేశామని చెప్పారు. యాతాలకుంట టన్నెల్‌కు కూడా అనుమతి లభించడంతో కేవలం 15 నెలల్లో రెండు కిలోమీటర్ల పొడవైన టన్నెల్ నిర్మాణం పూర్తయ్యిందన్నారు.

యాతాలకుంట టన్నెల్ పనులు చేపట్టిన అధికారులు, ఏజెన్సీలను మంత్రి అభినందించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సస్యశ్యామలం కావడం తన రాజకీయ జీవిత ఆశయమని పేర్కొన్నారు. రైతుల త్యాగాలకు గౌరవంగా నష్టపరిహారం అందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డిని ఒప్పించానని తెలిపారు.

ఆగస్టు 15లోపు టన్నెల్ లైనింగ్ పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించిన మంత్రి, సాగర్ మరియు సీతారామ ప్రాజెక్టుల ద్వారా ఖమ్మం జిల్లాలో కృష్ణా-–గోదావరి జలాలతో లక్షల ఎకరాలకు సాగునీరు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

## కృష్ణా జలాలపై తెలంగాణ-కర్ణాటక కీలక చర్చలు

మొదటి పేజీ తరువాయి



ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల మధ్య అమల్లో ఉన్న నీటి ఒప్పందాలు, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల రూపకల్పన, తాగు-సాగునీటి సరఫరా వంటి అంశాలు ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు తాగునీరు, సాగునీటి సరఫరా క్రమబద్ధీకరణపై ఇరు రాష్ట్రాలు సుదీర్ఘంగా చర్చించాయి.

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలగకుండా ప్రాజెక్టుల రూపకల్పన ఉండాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. పరస్పర అవగాహన, అంతర్రాష్ట్ర సమన్వయంతోనే కృష్ణా జలాల వినియోగం సక్రమంగా సాగుతుందని పేర్కొన్నారు. నీటి కొరత లేదా వివాదాలను కోర్టులు, ఘర్షణల ద్వారా కాకుండా చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని ఇరు రాష్ట్రాల మంత్రులు అభిప్రాయపడ్డారు.

వేసవి కాలంలో నీటి లభ్యత తగ్గే పరిస్థితుల్లో కరవు పీడిత ప్రాంతాలకు తాగు, సాగునీటి సరఫరాను నిరంతరంగా కొనసాగించేందుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అత్యవసర పరిస్థితుల్లో తాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేసే విధంగా స్థిరమైన మెకానిజం రూపొందించాలనే అంశంపై కూడా చర్చ జరిగింది.

కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల ఇన్‌ఫ్లోలు, ఔట్‌ఫ్లోల వివరాలను ఇరు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు పరస్పరం నిరంతరం పంచుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. దీంతో భవిష్యత్‌లో నీటి నిర్వహణ మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండే అవకాశముందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## ధర్మపురంలో వి.ఓ భవన నిర్మాణానికి శంకుస్థాపన

తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ మే25



హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మపురం గ్రామంలో వి.ఓ బిల్డింగ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మినేని రమా రఘోతం రెడ్డి, ఉపసర్పంచ్ గొట్టం రవివర్మ, వార్డ్ సభ్యులు, ఎంపీడీవో అనిల్ కుమార్, ఏఈ నిఖిల్, పంచాయతీ కార్యదర్శి బి. భాస్కర్ పాల్గొన్నారు.గ్రామాభివృద్ధికి ఈ భవనం ఉపయోగపడుతుందని వారు తెలిపారు.కార్యక్రమానికి అధిక సంఖ్యలో గ్రామస్తులు హాజరై విజయవంతం చేశారు.

### స్టేషన్ ఘనపూర్ సిరిరామ్ మోటార్స్‌లో

# దోపిడీ కేసు ఛేదన...

### నలుగురు నిందితుల అరెస్ట్



తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ మే25

స్టేషన్ ఘన్పూర్ శివారులోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ సమీపంలో ఉన్న సిరిరామ్ మోటార్స్ ఆడ్ బ్లూ డిఈఎఫ్ లిక్విడ్ షాపులో జరిగిన దోపిడీ కేసును ఘన్పూర్ పోలీసులు ఛేదించారు.పోలీసుల వివరాల ప్రకారం... మే 16, 2026 తెల్లవారుజామున సుమారు 1:10 గంటల సమయంలో ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు షాపులోకి ప్రవేశించి యజమాని బైర రామ్‌ను బెదిరించి ఒకచోట కూర్చోబెట్టి, షాపులో ఉన్న 26 ఆడ్ బ్లూ డిఈఎఫ్ లిక్విడ్ బకెట్లు, అతని పర్సు, అలాగే కౌంటర్లో ఉన్న రూ.10 వేల నగదును అపహరించి పరారయ్యారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఘన్పూర్ పోలీసులు మొదట మే 21న దినేష్ కుమార్ అనే నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం మిగిలిన నిందితుల కోసం గాలింపు చేపట్టి మే 24న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.అరెస్ట్ చేసిన వారిలో దీపారామ్ దేవాసి అలియాస్ దీపక్, సురేష్ కుమార్ విష్ణోయ్, కేసారామ్ అలియాస్ కిషోర్ ఉన్నారు.వీరంతా రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన కూలీలు కాగా, ప్రస్తుతం తెలంగాణలో కూడా నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు.అదుపులోకి తీసుకున్న ముగ్గురు నిందితులను సోమవారం రోజు మే 25న రిమాండ్‌కు తరలించినట్లు ఘన్పూర్ ఎస్హెచ్ఓ వెల్లడించారు.

## ప్రజావాణిలో 15 దరఖాస్తుల స్వీకరణ


తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ మే25



స్టేషన్ ఘనపూర్‌లోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సోమవారం రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 15 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అన్ని శాఖల అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు సమర్పించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# డాక్టర్ బి. జనక్ ప్రసాద్‌కు శుభాకాంక్షలు

### సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ నాగ ప్రకాష్



సత్తుపల్లి,ఆర్ సి,మే25(తెలుగుగళం) న్యూస్: తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ డాక్టరేట్ పొందిన సందర్భంగా సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ కార్యదర్శి భాస్కర నాగ ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేసి కార్మిక క్షేత్రంలో కార్మికులకు అనేక హక్కులు సాధించిన జనక్ ప్రసాద్ కు డాక్టరేట్ రావడం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డు పొందిన ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ ను శాలువాతో సత్కరించిన నాగ ప్రకాష్. ఈ సందర్భంగా సత్తుపల్లి ఏరియాలోని ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ని కోరారు. సత్తుపల్లి ఏరియాలో యూనియన్ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా ఉండాలని ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని జనక్ ప్రసాద్ సూచించారని తెలియజేశారు.

# కరీంనగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి ముందే విగ్రహాన్ని ప్రతిష్టించాలి-గుంజపడుగు హరిప్రసాద్




తెలుగు గళం న్యూస్ కరీంనగర్ మే25

ఉద్యమాలకు ఖిల్లాగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం సిగ్గుచేటని తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రోజు ఆయన ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు నగర పాలక సంస్థ కార్యాలయాన్ని ముట్టడి చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, వచ్చే జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి ముందే కరీంనగర్ నగరంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో తెలంగాణ ఉద్యమకారులు ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని జంక్షన్ అభివృద్ధి పేరుతో తొలగించిన అధికారులు, ఇప్పటివరకు తిరిగి ప్రతిష్టించలేదని విమర్శించారు. తొలగించిన విగ్రహం ప్రస్తుతం ఎక్కడ ఉందో కూడా అధికారులు వెల్లడించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. విగ్రహం అదృశ్యమైందా, లేక అమ్మేశారా అన్న వార్తలు కూడా వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికీ, తెలంగాణ తల్లి విగ్రహం పునఃప్రతిష్టపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులు ఆ విగ్రహం ఎదుట ప్రతిజ్ఞ చేసి ఉద్యమాల్లో పాల్గొన్న విషయాన్ని గుర్తుచేశారు. అలాంటి స్ఫూర్తిదాయకమైన విగ్రహం జిల్లా కేంద్రంలో లేకపోవడం దురదృష్టకరమన్నారు. నగరపాలక సంస్థ అధికారులు జంక్షన్ అభివృద్ధి పేరుతో తొలగించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తిరిగి అదే గౌరవంతో ప్రతిష్టించాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తోందన్నారు.ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేసి, కరీంనగర్ ఉద్యమకారుల శక్తిని చాటుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అంకం శివరాణి, ఆదివాసీ విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, చంటి శ్రీనివాస్, బుడిగె పర్వారం గౌడ్, పిన్నింటి సంగీత రెడ్డి, జంగ అపర్ణ, కంతాల రోజారెడ్డి, కొలిపాక గౌతమి, కుసుంబా మంజుల, అసియా సుల్తానా, ఎండీ హుస్సేన్, గర్శకుర్తి విద్యాసాగర్, బానాల కుమారస్వామి, ఎండీ రజీ, బసవేణి రాజేందర్, పుసాల పవన్, రంగరవేణి ఆకాష్, మడిపెల్లి వినీత్, పూసాల రణధీర్, ఉంలేగుల నరేష్, సిపెల్లి వెంకటేష్, గువ్వ శ్రీనివాస్, ద్యావేర మహేష్, కొత్తపల్లి తిరుపతి, కొరిమి పద్మ, గాజుల నవ్య, కుతాడి రజిత, ఐలా ప్రసన్న, పల్లె శారద, గుంజపడుగు పవన్ కుమార్, ద్యావ శారద, గాజర్ల కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# కొడకండ్లలో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

తెలుగు గళం న్యూస్ జనగామ మే25







జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలోని మై రెడీమర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కిమ్స్ హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మొహరెన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను సూచించి అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మొహరెన్ మాట్లాడుతూ బీపీ, షుగర్ వ్యాధులను నియంత్రణలో ఉంచుకునే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే పాము కాటుకు గురైనప్పుడు వెంటనే తీసుకోవాల్సిన అత్యవసర చర్యల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఫౌండేషన్ అధ్యక్షులు డా. పెదపూడి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని మెగా మెడికల్ క్యాంపులు, ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన రోగులను సంబంధిత ఆసుపత్రులకు తరలించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు.

## 42వ డివిజన్ అనాధ నివాసితుడు లింగన బోయిన సొందు సైదులు కు వైద్య చికిత్స నిమిత్తం ఆపన్నహస్తం అందించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు



తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / మే 26, ఖమ్మం జిల్లా: ఖమ్మం నగరంలోని 42వ డివిజన్ నిజాంపేట నివాసితుడు తల్లితండ్రులను కోల్పోయి సొంత కుటుంబీకులు అనే పదానికి దూరమై అనాధ జీవితాన్ని గడుపుతున్న లింగన బోయిన సొందు సైదులును విధి వక్రీకరించింది. రోజు కూలి పనీతో జీవనాన్ని సాగిస్తున్న తరుణంలో ఆకస్మికంగా వచ్చిన గుండెపోటు వెను వెంటనే తమ దూరపు బంధువులు చింతల విజయ, బోయిన నాగమణి, లింగన బోయిన అమల మానవీయ దృక్పథంతో నగరములోని ఆరోగ్య హాస్పటల్లో వైద్య చికిత్స నిమిత్తం డాక్టర్ని సంప్రదించగా పలు చికిత్సల అనంతరం ఓపెన్ హార్ట్ సర్జరీతో వారి గుండెకి శస్త్ర చికిత్స చేయాలని సూచించడం జరిగింది. ఈ చికిత్స నిమిత్తం దూరపు బంధువులు ఆర్థికంగా ఆదుకునే దాతలను సంప్రదించే క్రమంలో ఆదివారం జిల్లా బిఆర్ఎస్ నాయకులు తోట రామారావు గారిని కలిసి విషయాన్ని విసదీకరించిన పరిస్థితుల్లో చలించిన తోట రామారావు సోమవారం స్థానిక ఆసుపత్రి ముఖ్య సిబ్బందితో మాట్లాడి ఈ పేదవాడి గుండెకు వైద్యం సజావుగా జరిగేటట్లు సహకరించాలని వారికి విజ్ఞప్తి చేసి రోగికి మనోధైర్యాన్ని కల్పించి వైద్య ఖర్చుల నిమిత్తం తన వంతు బాధ్యతగా 10,000/- రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, రేగుల రాంబాబు, జాలే చిన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### నేటి డిజిటల్ యుగంలో

## కంప్యూటర్ శిక్షణ కీలకం



నెల్లూరు జిల్లా రాపూరు (తెలుగు గళం) : నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని స్థానిక గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయి, ఈ శిబిరాల్లో భాగంగా సోమవారం 27వ రోజు కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు,ఈ సందర్భంగా విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ప్రస్తుత అవసరాలు అనే అంశంపై అవగాహన కల్పించారు,?ఈ కార్యక్రమానికి గ్రంథాలయ అధికారి అంజయ్య హాజరై ప్రసంగించారు,నేటి డిజిటల్ యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి విద్యార్థికి అవసరమని,ప్రాథమిక అంశాలైన ఎంఎస్ ఆఫీస్,ఇంటర్నెట్ వినియోగం,మరియు ఆన్‌లైన్ వనరుల ద్వారా ఎలా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలో ఆయన వివరించారు.

# ఖమ్మం జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల డీలిమిటేషన్ కులాల ప్రాతిపదికన రిజర్వేషన్ చేయాలి

### బంజారా జేపీసీ రౌండ్ టేబుల్ సమావేశం

తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం మే 26, ఖమ్మం జిల్లా : ఖమ్మం నగరంలోని బంజారా భవన్‌లో ఖమ్మం జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల డీలిమిటేషన్ అంశంపై విస్తృత స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఎల్.జే.ఏ.సి రాష్ట్ర సమన్వయకర్త భూక్యా శోభన్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, భవిష్యత్ డీలిమిటేషన్ ప్రక్రియ ప్రజల ప్రయోజనాలు, భౌగోళిక అనుసంధానం, రవాణా సౌకర్యాలు, పరిపాలనా సౌలభ్యం మరియు సామాజిక సమతౌల్యాన్ని దృష్టిలో పెట్టుకొని జరగాలని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా సమీప మండలాలను కలిపి సహజమైన నియోజకవర్గాల రూపకల్పన చేయాలని , రాజకీయ లేదా కుల ఆధారిత విభజనలతో ప్రజలను విడదీయడానికి చేసే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు . ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలు చేపడతామని, ఖమ్మం జిల్లా ప్రజల హక్కుల సాధన వరకు తమ పోరాటం కొనసాగుతుందని వక్తలు హెచ్చరించారు. ఖమ్మం జిల్లా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా న్యాయబద్ధమైన డీలిమిటేషన్ జరగాలని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలను నాయకులు కోరారు .





# అహంకారంగా వ్యవహరిస్తే అధికారం దింపడం ఖాయం - బుగ్గవీటి సరళ

## పెన్షన్ ల కోసం పోటెత్తిన లబ్ధిదారులు.... సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం వద్ద మహాధర్నా...






**తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / మే 26,**

అర్హులైన కొత్త లబ్ధి దారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం నూతన పెన్షన్ లు ఇవ్వాలని, పెన్షన్ ను 2116 రూపాయలు నుంచి 4116 రూపాయలు పెంచి ఇవ్వాలని, ఖమ్మం నగరంలో పెంచిన ఆస్తి పన్నులు వెంటనే తగ్గించాలని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవీటి సరళ డిమాండ్ చేశారు. కొత్త లబ్ధి దారులకు కొత్త పెన్షన్ లు ఇవ్వాలని, ఎన్నికల హామీలు అమలుపరచాలని, ఖమ్మం నగర ప్రజలపై వేసిన ఇంటి టాక్స్ లు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది అర్హులు తమకు కొత్త పెన్షన్ లు ఇవ్వాలని కోరుతూ ధర్నా కు హాజరుఅయ్యారు ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ అధ్యక్షతన జరిగిన ధర్నాను ఉద్దేశించి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా అధికారానికి దూరంగా వుండి, ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆచరణలో మాత్రం ప్రజల పట్ల గత ప్రభుత్వ ఎలా వ్యవహరించిందో ఈ ప్రభుత్వం కూడా ప్రజల పట్ల అలాగే వుంటుంది అని, ఇలా ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఈ ప్రభుత్వాన్ని కూడా అధికారం దింపడం ఖాయం అని హెచ్చరించారు.అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల అహంకారంగా వుండి ప్రజా సంక్షేమం పట్ల ఉదాసీనత గా వుంటే తెలంగాణ ప్రజలు అధికారం దింపడం ఖాయం అని హెచ్చరించారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు ఫలితంగా సగటు మనిషి జీవితం రోజు రోజుకు ఆర్థిక దిగ్బంధం లోకి వెళ్లి అప్పులు పాలు అవుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి రోజూ పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలు మోడీ భవితవ్యం పెంచుతుంది అని విమర్శించారు.ప్రభుత్యం ఇస్తున్న పెన్షన్ 2116 రూపాయలు నుంచి 4116 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు నిండిన వారికి నూతన పెన్షన్ లు ఇస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఎక్కడ లేని విధంగా ఖమ్మం నగర ప్రజలపై ఇంటి పన్నులు భారాలు వేశారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రయివేటు సంస్థకు ఇచ్చి అడ్డగోలుగా ఇంటి టాక్స్ లు వేశారు అని దుయ్యబట్టారు. ఇంటి టాక్స్ లు తగ్గించకపోతే దశల వారీగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.పింఛన్లు వెరిఫికేషన్ పేరుతో అర్హత వున్న తొలగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్లకు ఒకే సారి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో అనేక ప్రజా సమస్యలపై జిల్లా మంత్రి, కమిషనర్ దృష్టి సారించాలి అని సరళ డిమాండ్ చేశారు.అనంతం డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాస రావు, మెరుగు సత్యనారాయణ,

జిల్లా కమిటీ సభ్యులు ఎం ఎ జబ్బార్, మీరా సాహిబ్, దొంగల తిరుపతిరావు, ఎస్.నవీన్ రెడ్డి, బండారు రమేష్, ఎస్. కె. నాగుల మీరా, బోడపట్ల సుదర్శన్, ఉపేందర్, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి నాగసులోచన, మాజీ కార్పొరేటర్లు ఎల్లంపల్లి వెంకట్రావు, యర్రాగోపీ, నాయకులు ప్రవీణ్ , మధు తదితరులు పాల్గొన్నారు.



# 08 వ రోజుకు చేరిన ఐకెపి వి ఓ ఏ ల సమ్మెకు సీఐటీయూ అండ”

## కనీస వేతనం 26 వేలు ఇచ్చే వరకు పోరు చేయండి

**: మల్లూరు చంద్రశేఖర్(సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి)**



**వేంసూరు,మే25(తెలుగు గళం) న్యూస్:** గ్రామీణ ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో సేవ చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలలో ప్రచారం చేస్తూ ఐకెపి లో వి.ఓ.ఏ. లుగా ఏళ్ళతరబడి నుండి పని చేస్తున్నప్పటికీ కనీస వేతనాలు,ఆరోగ్య,ప్రమాద బీమాలు పాలకులు ఇవ్వడం లేదని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఆగ్రహించిన వి.ఓ.ఏ. లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జె. ఏ.సి.ఆధ్వర్యంలో నిర్వధిక సమ్మె చేపట్టి సోమవారానికి 08 రోజులు గడిచింది.08 వ రోజు వేంసూరు లోని తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన నిరవధిక సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా మల్లూరు మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు చొప్పున ఇవ్వాలని,సేర్ఫ్ ఉద్యోగాలుగా గుర్తించాలని,అర్హులైన వారికి సీసీ లు గా,అకౌంటెంట్ లు గా ప్రమోషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల పెంపు లో స్పష్టత లేదని కేవలం ఇండస్ట్రియల్ కార్మికులకు మాత్రమే పెంచినట్లు చెప్పడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు.వేతనాలు సాధించే వరకు ఐక్య పోరాటాలు చేయాలని ఆందోళనను తీవ్ర తరం చేయాలని సీఐటీయూ అండగా ఉంటుందని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో: కాటూరి మణి, వరకా శృంగారం, జయలక్ష్మి, వరలక్ష్మి, దేవమని, ప్రసాద్, రాధాకృష్ణ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# వీకెండ్ డ్రంక్ డ్రైవ్‌పై సైబరాబాద్ పోలీసుల ఉక్కుపాదం

## మద్యం మత్తులో 294 మంది పట్టివేత.. 10 ఏళ్ల జైలు హెచ్చరిక


డ్రంక్ అండ్ డ్రైవ్ తనికెల్ చేస్తున్న పోలీసులు (ఫైల్ )

**సైబరాబాద్: (తెలుగు గళం):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 294 మంది మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. పట్టుబడిన వారిలో 255 మంది ద్విచక్ర వాహనదారులు, 34 మంది కార్ల డ్రైవర్లు, ఐదుగురు ఆటో డ్రైవర్లు ఉన్నట్లు ట్రాఫిక్ ఏడీసీపీ జి. హన్మంతరావు తెలిపారు.

బ్లడ్ ఆల్కహాల్ పరీక్షల్లో 244 మంది 36 నుంచి 200 మిల్లీగ్రాములు, 30 మంది 201 నుంచి 300 మిల్లీగ్రాములు, 20 మంది 301 నుంచి 550 మిల్లీగ్రాముల వరకు మద్యం సేవించినట్లు గుర్తించినట్లు వెల్లడించారు. వీరందరిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు.

మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైతే భారతీయ న్యాయ సంహిత–2023 సెక్షన్ 105 కింద 10 ఏళ్ల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు.

ఇక గత వారం పరిష్కరించిన 156 డ్రంక్ డ్రైవింగ్ కేసుల్లో పది మందికి జైలు శిక్షతో పాటు జరిమానా, ఒకరికి సామాజిక సేవతో పాటు జరిమానా, 145 మందికి జరిమానాలు విధించినట్లు అధికారులు వెల్లడించారు.

# నాగారంలో మహిళా సంఘులా భవనానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన






**తెలుగు గళం న్యూస్ హసన్ పర్తి/మే 25**

హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం నాగారం గ్రామంలో “ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించిన కార్యక్రమాన్ని వీక్షించిన అనంతరం,వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ కేఆర్ నాగరాజు మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..

“కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం. మహిళలు ఆర్థికంగా,సామాజికంగా బలపడితేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి.అందుకే మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది.ఈ భవనం మహిళలకు శాశ్వత వేదికగా నిలుస్తుంది.ఇక్కడ సమావేశాలు, శిక్షణలు, ఉపాధి అవగాహన సదస్సులు నిర్వహించుకోవచ్చు. మహిళల విద్య, ఆరోగ్యం,ఉపాధి, స్వయం ఉపాధి రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. పథకాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి”అని అన్నారు.అనంతరం గ్రామ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.మహిళా సంఘాల సభ్యుల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ సందరాజు లావణ్య–సంతోష్, ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఏవో అనురాధ,ప్రజాప్రతినిధులు, అధికారులు,మహిళా సంఘాల నాయకులు,కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్లు,అన్ లోడింగ్ ప్రక్రియ

# వేగవంతం చేయాలి

**:రేగొండ ఎస్సై దాసరి సుధాకర్**

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**

రైస్ మిల్లులు,ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,అన్ లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రేగొండ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) దాసరి సుధాకర్ అధికారులను,మిల్లు నిర్వాహకులను ఆదేశించారు.రక్షకభట శాఖ ఉన్నతాధికారుల ప్రత్యేక సూచనల మేరకు సోమవారం ఆయన రేగొండ,కొత్తపల్లి గోరి మండలాల పరిధిలోని వివిధ వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద తూకం వేసే ప్రక్రియ,గోనె సంచుల (గన్ని బ్యాగుల) లభ్యత,లారీల రవాణా సౌకర్యాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.అనంతరం కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడుతూ,అన్నదాతలు తాము పండించిన పంటను అమ్ముకోవడానికి ఇబ్బందులు పడకుండా తూకం (కాంటాలు) ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు లారీల ద్వారా రైస్ మిల్లులకు తరలించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.కొనుగోలు కేంద్రాల పరిశీలన అనంతరం ఎస్ఐ దాసరి సుధాకర్ చిన్నకోడెపాక గ్రామంలోని రైస్ మిల్లును సందర్శించారు.మిల్లు వద్ద ధాన్యం లోడుతో ఉన్న లారీలు,ట్రాక్టర్లు ఎక్కువ సమయం వేచి ఉండకుండా త్వరగా ఖాళీ (అన్ లోడ్) అయ్యేలా హమాలీల సంఖ్యను పెంచాలని మిల్లు యాజమాన్యానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మిల్లుల వద్ద అన్ లోడింగ్ జాప్యం కావడం వల్ల కొనుగోలు కేంద్రాల వద్ద లారీల కొరత ఏర్పడుతుందని,కాబట్టి మిల్లు నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.అదేవిధంగా మిల్లుల వద్దకు ధాన్యాన్ని తీసుకొస్తున్న ట్రాక్టర్,లారీ డ్రైవర్లతో ఆయన మాట్లాడారు. వాహనాలను ఇష్టారాజ్యంగా నిలిపి రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు సృష్టించవద్దని,వరుస క్రమ పద్ధతిని (క్యూ విధానాన్ని) తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.దీనివల్ల ఎలాంటి అంతరాయం కలగకుండా ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియ సజావుగా సాగుతుందని వివరించారు.లారీల అన్ లోడింగ్ వేగంగా సాగేందుకు వాహనదారులు,రైతులు పోలీసు సిబ్బందికి,మిల్లు నిర్వాహకులకు పూర్తి స్థాయిలో సహకరించాలని,నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ దాసరి సుధాకర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.





# విశాఖ DSNLUలో 3 ఏళ్ల ఎల్.ఎల్.బి ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల




**సబ్బవరం (విశాఖపట్నం జిల్లా) తెలుగు గళం:** ప్రతిష్టాత్మక దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ 2026–27 విద్యా సంవత్సరానికి గానూ 3 సంవత్సరాల ఎల్.ఎల్.బి కోర్సు ప్రవేశాల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ కోర్సులో సీట్ల భర్తీకై యూనివర్సిటీ ప్రత్యేకంగా ‘DSNLU Entrance Test (DET)’ ప్రవేశ పరీక్షను నిర్వహించనుంది. అర్హత కలిగిన అభ్యర్థులు కేవలం ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని వర్సిటీ ప్రతినిధులు తెలిపారు.

అప్లికేషన్ ఫీజు వివరాలు ఇలా ఉన్నాయి: ఓసీ అభ్యర్థులకు రూ.2,500/-, బీసీ/ఓబీసీ అభ్యర్థులకు రూ.2,200/-, మరియు ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు రూ.1,800/- గా నిర్ణయించారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించడానికి జూన్ 21, 2026 చివరి తేదీ. కోర్సు అర్హతలు, ప్రవేశ పరీక్ష విధానం మరియు ఇతర పూర్తి వివరాల కోసం అభ్యర్థులు యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్ www.dsnlu.ac.in ను సంప్రదించాల్సిందిగా కోరారు.

# పెట్రోల్ డీజిల్ ధరలు వారం రోజులలో మూడోసారి పెంచడం దుర్మార్గం

## ప్రజలను కష్టాల పాలు చేయడమే కేంద్ర ప్రభుత్వ విధానమా?

## పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించాలి.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తెలుగు గళం న్యూస్, పర్వతగిరి / మే 25 :**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వారం రోజుల వ్యవధిలోనే పెట్రోల్ డీజిల్ రేట్లు మూడుసార్లు పెంచి ప్రజల నడ్డి విరగగొట్టి, కష్టాల పాలు చేయడాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వ బడా పారిశ్రామికవేత్తల కార్పొరేట్ శక్తుల అనుకూల ఆర్థిక విధానాలతో ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందుల ఎదుర్కొంటుంటే అది చాల దన్నట్టు పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ ధరలు అంతులేకుండా పెంచి ప్రజలపై భారాన్ని మోపడం మోడీ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. అనేక ఇతర దేశాలలో అక్కడి ప్రభుత్వాలు పెట్రోల్ ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం తగ్గించి ఆయా దేశాల ప్రజలకు ఉపశమనం కలిగిస్తుంటే మన దేశంలో మాత్రం కేంద్ర ప్రభుత్వం చీటికిమాటికి ధరలు పెంచుతూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నదన్నారు. శనివారం రోజున పెట్రోలుపై 87 పైసలు డీజిల్ పై 91 పైసలు పెంచడంతో మొత్తంగా లీటర్ కు వారంలో ఐదు రూపాయలు పెరిగిందన్నారు. పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరగడంతో దాని ప్రభావంతో నిత్యవసర వస్తువుల సరుకులన్నీ పెరిగి ప్రజల జీవితాలు దుర్భరంగా తయారవుతున్నాయన్నారు. పేద సామాన్య మధ్యతరగతి ప్రజలు ఏమీ కొనలేని తినలేని దౌర్భాగ్య పరిస్థితులు దాపురించాయన్నారు. ఇటీవల ఐదు రాష్ట్రాల ఎన్నికల సందర్భంగా ఇంధనం ధరలు పెంచే ప్రసక్తే లేదని పదేపదే ప్రకటించిన ప్రధానమంత్రి ఎన్నికల ఫలితాల తర్వాత అడ్డగోలుగా ధరలు పెంచడం ప్రజలను వంచించడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచే విధానాలతో ప్రజల పరిస్థితి “మూలిగే నక్క పై తాటి పండు పడ్డ చందంగా” తయారైందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు. లేనిచో దేశవ్యాప్తంగా ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని , ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవలసి యుంటుందని హెచ్చరించారు.

# ఐకేపీ సెంటర్లను సందర్శించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,సర్పంచ్

## రైతు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది: జాటోత్ శ్రీనివాస్ నాయక్

**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/మే 25**
వరంగల్ జిల్లా:పర్వతగిరి మండల కేంద్రంలోని ఐకేపీ సెంటర్‌ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్,సర్పంచ్ చిదురు శంకర్‌తో కలిసి సందర్శించారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజనూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో ప్రతిరోజూ మిల్లర్లు,ఐకేపీ,సొసైటీ నిర్వాహకులు, జిల్లా అధికారులతో సమీక్షిస్తూ రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

ఇప్పటివరకు కొనుగోళ్లు:
చౌటపల్లి సొసైటీ పరిధిలో:81,000 బస్తాలు
పర్వతగిరి సొసైటీ పరిధిలో:61,500 బస్తాలు
ఐకేపీ మహిళా సంఘాల ద్వారా: 1,65,486 బస్తాలు




మిగిలిన ధాన్యాన్నీ త్వరలోనే కొనుగోలు చేసేలా అధికార యంత్రాంగం పనిచేస్తోందని వివరించారు.గత ప్రభుత్వ హయాంలో తేమ,తరుగు పేరిట క్వింటాకు 10 కిలోల వరకు రైతులను దోచుకున్నారని, ప్రజా ప్రభుత్వంలో దళారీ వ్యవస్థ లేకుండా నికరంగా 42 కిలోలకు కాంటా వేసి2-3 రోజుల్లోనే రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. మొలకెత్తిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటుందని అన్నారు.సర్పంచ్ శంకర్ మాట్లాడుతూ ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని,రైతులను రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.సబ్సిడీ విత్తనాలు, పనిముట్లు,ఎరువులు అందించి రైతులకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు కుసం రాంచందర్, ఉపసర్పంచ్ అనిత రమేష్,వార్డు సభ్యుడు జనగాం వెంకటేశ్వర్లు, రైతులు,హమాలీ సంఘం నాయకులు,ఐకేపీ నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రేగొండ మండలంలో రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు

## :మండల వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవరెడ్డి



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**
రేగొండ మండలంలోని రైతులకు పంపిణీ చేసేందుకు గాను ప్రభుత్వ రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిధిలోని అగ్రోస్ రైతు సేవా కేంద్రంలో మొత్తం 100 క్వింటాళ్ల జీలుగ విత్తనాలను సిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు.విత్తన క్వింటాలు పూర్తి ధర 16,350 రూపాయలు కాగా, ప్రభుత్వం అందిస్తున్న 50 శాతం రాయితీ (సబ్సిడీ) పోను 8,175 రూపాయల ధరకే రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు.దీని ప్రకారం 30 కిలోల బస్తా ధర 2,452.50 రూపాయలుగా నిర్ణయించబడిందని వివరించారు. జీలుగ విత్తనాలు కావలసిన రేగొండ మండల రైతు సోదరులు తమ భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం నకలు (జెరాక్స్) పత్రంతో సంబంధిత క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారిని (ఏఈఓ) సంప్రదించి అనుమతి పత్రం (పెర్మిట్) పొందవచ్చని,తద్వారా అగ్రోస్ రైతు సేవా కేంద్రంలో విత్తనాలు తీసుకోవచ్చని సూచించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ,రైతు సోదరులు ఈ జీలుగ విత్తనాలను ఎకరానికి 12 కిలోల చొప్పున రాబోయే తొలకరి వర్షాలకు పొలాల్లో చల్లుకొని దున్నుకోవాలని తెలిపారు.

విత్తిన 45 రోజుల తర్వాత పంట పూత దశకు చేరుకుంటుందని,ఆ సమయంలో ఆ మొక్కలను భూమిలోనే కలియదున్నుకోవాలని వివరించారు.ఈ పద్ధతిని పాటించడం వల్ల నేలకు నత్రజని అంది భూమి అత్యంత సారవంతం అవుతుందని,ఫలితంగా పంట దిగుబడి గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు.అంతేకాకుండా భూమిలో చౌడు తీవ్రత కూడా తగ్గుతుందని,కాబట్టి మండలంలోని రైతు సోదరులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవరెడ్డి పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

# చదువుతోనే పేదవాడు ధనవంతుడు కాగలడు

## విశ్వశాంతి విద్యార్థికి మంత్రి తుమ్మల సత్కారం.

## యండి మహబూబ్ అర్పాజ్ అలీ చదువుకు చేయూతనిస్తా.




**సత్తుపల్లి,ఆర్ సి,మే25(తెలుగుగళం) న్యూస్:** క్రమశిక్షణ, విలువలతో కూడిన చదువుతో పేదవారు సైతం ధనవంతులు కాగలరని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు.

తెలంగాణ పాలీసెట్--2026 ప్రవేశ పరీక్షలో 120/120 మార్కులతో రాష్ట్ర ప్రథమ స్థానం సాధించిన విశ్వశాంతి స్కూల్ (సత్తుపల్లి) విద్యార్థి మహ్మద్ మహబూబ్ అర్ఫాజ్ అలీని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సోమవారం ఘనంగా సత్కరించారు.

అతని వున్నత చదువుకు సహకరిస్తానని భరోసా ఇచ్చారు. శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించారు. సత్తుపల్లి ప్రాంతం నుంచి తొలిసారిగా రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు రావడం గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు.మంత్రి తుమ్మల మాట్లాడుతూ, చదువు మనిషి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తివంతమైన సాధనమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో ఉన్నత విద్యలో రాణించి సత్తుపల్లి ఖ్యాతిని మరింత పెంచాలని అర్ఫాజ్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో విశ్వశాంతి స్కూల్ యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ల సత్యనారాయణ, విద్యార్థి తండ్రి అఫ్జల్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులను తుమ్మల అభినందించారు.



# పర్వతగిరి తహసిల్దార్ అధికారులపై ప్రజావాణిలో ఆర్ఎస్పీ ఫిర్యాదు




**తెలుగు గళం న్యూస్ వరంగల్/మే 25**
వరంగల్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పర్వతగిరి తహసిల్దార్ అధికారుల నిర్లక్ష్యంపై రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో 2006-2007 సంవత్సరంలో ప్రభుత్వం పేదల ఇళ్ల స్థలాల కోసం సర్వే నెం. 432లో 3 ఎకరాల 3 గుంటల ళి3-03రి భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వం పేరున రిజిస్ట్రేషన్ చేయించిందని తెలిపారు. వడ్లకొండ గ్రామానికి చెందిన మమ్మద్ అబ్దుల్ ఘఫూర్ మియా కొందరు దళారులతో కుమ్మక్కై పేదల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన ఆ భూమిని అక్రమంగా ఆక్రమించి, ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారని ఆరోపించారు.ఈ విషయంపై స్థానిక పర్వతగిరి తహసిల్దార్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రెవెన్యూ అధికారులు భూ అక్రమదారునితో కుమ్మక్కై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని వల్లందాస్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే మమ్మద్ అబ్దుల్ ఘఫూర్ మియాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్థానిక తహసిల్దార్ అధికారులపై చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా వడ్లకొండ గ్రామంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిని మండల సర్వేయర్‌తో సర్వే చేయించి, ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి,ఆ భూమిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని గుర్తు చేశారు.

వరంగల్ ఆర్డీవోకు ప్రజావాణిలో వినతిపత్రం అందజేసినట్లు ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ తెలిపారు.


# పర్వతగిరి తహసిల్దార్ అధికారులపై ప్రజావాణిలో ఆర్ఎస్పీ ఫిర్యాదు

**తెలుగు గళం న్యూస్ వరంగల్/మే 25**





వరంగల్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పర్వతగిరి తహసిల్దార్ అధికారుల నిర్లక్ష్యంపై రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో 2006-2007 సంవత్సరంలో ప్రభుత్వం పేదల ఇళ్ల స్థలాల కోసం సర్వే నెం. 432లో 3 ఎకరాల 3 గుంటల ళి3-03రి భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వం పేరున రిజిస్ట్రేషన్ చేయించిందని తెలిపారు.వడ్లకొండ గ్రామానికి చెందిన మమ్మద్ అబ్దుల్ ఘఫూర్ మియా కొందరు దళారులతో కుమ్మక్కై పేదల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన ఆ భూమిని అక్రమంగా ఆక్రమించి, ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారని ఆరోపించారు.ఈ విషయంపై స్థానిక పర్వతగిరి తహసిల్దార్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రెవెన్యూ అధికారులు భూ అక్రమదారునితో కుమ్మక్కై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని వల్లందాస్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే మమ్మద్ అబ్దుల్ ఘఫూర్ మియాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్థానిక తహసిల్దార్ అధికారులపై చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా వడ్లకొండ గ్రామంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిని మండల సర్వేయర్‌తో సర్వే చేయించి, ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి,ఆ భూమిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని గుర్తు చేశారు.

వరంగల్ ఆర్డీవోకు ప్రజావాణిలో వినతిపత్రం అందజేసినట్లు ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ తెలిపారు.


# వెంకట్‌రెడ్డి కాలనీలో డ్రైనేజీ దుర్గంధం

## అసంపూర్తి పనులతో నరకయాతన..

## జోనల్ కమిషనర్‌కు బీఆర్ఎస్ నేత ఫిర్యాదు




**శేరిలింగంపల్లి ( తెలుగు గళం):** వెంకట్‌రెడ్డి కాలనీలో అసంపూర్తిగా వదిలిపెట్టిన ఓపెన్ డ్రైనేజీ పనుల కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు జోనల్ కమిషనర్ కార్యాలయాన్ని ఆశ్రయించారు. ఈ మేరకు సోమవారం స్థానిక ప్రజలతో కలిసి జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు పత్రం సమర్పించారు.

కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినప్పటికీ పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో మురుగునీరు నిల్వై తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కాలనీ నివాసయోగ్యం కాకుండా మారిందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

మురుగు నీటి దుర్వాసనతో చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొన్నారు.

వెంటనే పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులను పూర్తి చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

ఫిర్యాదుపై స్పందించిన జోనల్ కమిషనర్ కార్యాలయ అధికారులు 10 రోజుల్లో సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అశోక్, శ్రీధర్, ప్రభాకర్, జ్ఞానేశ్వర్, ఆకాశ్, దశరథ్, కిరణ్, ముక్తేదార్, సలీమ్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ నోటీసులపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తీవ్ర విమర్శలు



తెలుగు గళం : పోక్సో కేసు వ్యవహారంలో తన పేరును ఉపయోగించి పరువు నష్టం కలిగించారంటూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పలువురు మీడియా సంస్థలు, డిజిటల్ మీడియా వేదికలు, యూట్యూబ్ ఛానెల్స్, రాజకీయ పార్టీల సోషల్ మీడియా హ్యాండిల్స్‌తో పాటు కొంతమంది నెటిజన్లకు పరువు నష్టం దావా నోటీసులు పంపించిన నేపథ్యంలో బీఆర్ఎస్ నేత ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో స్పందించారు.

"మీకు నిజంగా పరువు మిగిలి ఉందని రుజువు చేస్తే, కూలీ పని చేసైనా పరిహారం చెల్లిస్తాం" అంటూ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. అయితే బాధిత బాలిక పరువు, గౌరవానికి ఎంత విలువ ఇస్తారని ప్రశ్నించారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ కుటుంబ వ్యవహారాలు, తన కుమారుడికి సంబంధించిన వివాదాలను ప్రస్తావిస్తూ ఆర్ఎస్పీ తీవ్ర విమర్శలు గుప్పించారు. కోర్టు కేసులు, సోషల్ మీడియా ప్రచారాల కోసం ఖర్చు చేస్తున్న డబ్బును కుమారుడి మానసిక చికిత్స కోసం ఖర్చు చేసి ఉంటే బాగుండేదని వ్యాఖ్యానించారు.

అంతేకాకుండా, బాధిత బాలిక కుటుంబాన్ని బెదిరించలేదని ఎవరూ నమ్మరని ఆరోపించారు. ఈ వ్యవహారంలో బండి సంజయ్ పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. సమాజంలో జరుగుతున్న చర్చ ఇదేనని పేర్కొన్నారు.

రాష్ట్ర రాజకీయాలపై కూడా స్పందించిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన విధులు నిర్వర్తించకుండా "మిత్ర ధర్మం" పాటిస్తున్నారని విమర్శించారు. అందువల్లే బండి సంజయ్‌పై కఠిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

చివరగా సంస్కృత శ్లోకాన్ని ఉదహరిస్తూ, పిల్లల పెంపకం, బాధ్యతలపై పరోక్ష వ్యాఖ్యలు చేశారు. మొత్తం మీద బండి సంజయ్ పంపిన నోటీసుల వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.

# ట్విష శర్మ కేసు.. భోపాల్‌కు వెళ్లనున్న సీబీఐ బృందం!




తెలుగు గళం : నటి ట్విష శర్మ అనుమానాస్పద మృతి కేసును సుప్రీంకోర్టు సుమోటాగా స్వీకరించిన సంగతి తెలిసిందే. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో ధర్మాసనం సోమవారం ఈ కేసుపై విచారణ జరిపింది. విచారణ సందర్భంగా ట్విష, సమర్థ్ కుటుంబసభ్యులకు.. మీడియాకు ధర్మాసనం కీలక సూచనలు చేసింది. దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో మీడియాతో మాట్లాడవద్దని.. పబ్లిక్ స్టేట్‌మెంట్లు ఇవ్వవద్దని ట్విష, సమర్థ్ కుటుంబసభ్యులను కోరింది. కేసులో సాక్ష్యులైన వారి స్టేట్‌మెంట్లు రికార్డు చేయవద్దని మీడియాను కోరింది.

మీడియా సాక్షుల స్టేట్‌మెంట్లు రికార్డు చేయటం వల్ల దర్యాప్తులోని ముఖ్యమైన అంశాలు ప్రభావితం అయ్యే అవకాశం ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రజలు కూడా ఎలాంటి ఊహాగానాలకు తావివ్వకుండా దర్యాప్తు సంస్థపై నమ్మకం ఉంచాలని విజ్ఞప్తి చేసింది. దర్యాప్తు ముగింపు దశకు చేరుకున్నాక నిజం ఖచ్చితంగా బయటకు వస్తుందనే విశ్వాసాన్ని ధర్మాసనం వ్యక్తం చేసింది.

**నేడు భోపాల్‌కు వెళ్లనున్న సీబీఐ బృందం!**

విచారణ సందర్భంగా ధర్మాసనం సీబీఐ దర్యాప్తు ప్రస్తావన తెచ్చింది. ట్విష శర్మ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ మధ్యప్రదేశ్ ప్రభుత్వం చేసిన సిఫార్సు తమ ముందున్న ప్రధానాంశమని సుప్రీంకోర్టు పేర్కొంది. సీబీఐ తక్షణమే దర్యాప్తు చేపట్టేలా చూసేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడతానని సాలిసిటర్ జనరల్ ధర్మాసనానికి హామీ ఇచ్చినట్లు కోర్టు తెలిపింది. సుప్రీంకోర్టు విచారణ నేపథ్యంలో.. సీబీఐ బృందం సోమవారం భోపాల్ వెళ్లే అవకాశం ఉంది. అధికారికంగా ట్విష కేసు దర్యాప్తును చేపట్టే అవకాశం ఉంది.

# చేతికొచ్చిన పంటలను నాశనం చేసిన ఏనుగులు.. రైతున్నల ఆవేదన



తెలుగు గళం : యర్రావారిపాలెం మండలంలో ఏనుగుల గుంపు హల్‌చల్ చేసింది. కూరపర్తివారిపల్లి, నెరబైలు, మడిచెరువు అటవీ సమీపంలోని మామిడి తోటలు, టెంకాయ, వరి పంటలను ఏనుగులు ధ్వంసం చేశాయి. నేడు, రేపో మామిడి కాయలను మండీలకు తరలించే సమయంలో ఈ విధంగా ఏనుగులు నష్టం కలిగించడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికొచ్చిన పంటను ఏనుగులు ధ్వంసం చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

గడిచిన 4 నెలల కాలంలో సుమారు 60% వరకు అన్ని పంటలను ఏనుగులు ధ్వంసం చేశాయి. ఏనుగుల గుంపు ఇలా పంటలను నాశనం చేస్తూ నష్టం కలిగిస్తూ పోతే తమకు చావే శరణ్యమంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు. ఏనుగుల గుంపు నుంచి తమ పొలాలను కాపాడే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఫారెస్ట్ అధికారులను రైతులు కోరారు.

## నీట్ యూజీ 2026 పేపర్ లీక్ కేసు..

# ఎన్‌టీఏకు నోటీసులు ఇచ్చిన సుప్రీంకోర్టు

తెలుగు గళం : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. నీట్ యూజీ 2026 పేపర్ లీక్ కేసులో దాఖలైన పలు పిటీషన్లపై కోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. జస్టిస్ పీఎస్ నర్సింహ, అలోక్ ఆరాదేతో కూడిన ధర్మాసనం నీట్ పేపర్ లీక్ కేసును పరిశీలించింది. గతం నుంచి ఎన్టీఏ ఎటువంటి గుణపాఠాలు నేర్చుకోలేదని సుప్రీం ధర్మాసనం నిరాశను వ్యక్తం చేసింది. 2024లోనూ పేపర్ లీకైనట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ ఏడాది సుప్రీం కొన్ని ఆదేశాలు జారీ చేసింది. మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని చెప్పింది, కానీ ఎన్టీఏ మాత్రం ఆ మానిటరింగ్ కమిటీ చేసిన సూచనల గురించి స్పందించలేదని సుప్రీం తెలిపింది. పేపర్ లీక్ కేసులో దాఖలైన పిటీషన్లకు ఎన్టీఏ రెస్పాన్స్ ఇవ్వాలని సుప్రీం కోరింది. హై-పవర్ మానిటరింగ్ కమిటీ చేసిన ప్రతిపాదనల గురించి ఎన్టీఏ చైర్మెన్ కే రాధాకృష్ణన్ అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీం తెలిపింది. మే 3వ తేదీన జరిగిన నీట్ యూజీ పరీక్షను రద్దు చేసిన విషయం తెలిసిందే. లీకేజీ అయినట్లు ఆరోపణలు రావడంతో ఆ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్టీఏ ప్రకటించింది. అయితే జూన్ 21వ తేదీన రీ-ఎగ్జామ్ నిర్వహించనున్నారు.

ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ సుప్రీంలో పిటీషన్ వేసింది. ఎన్టీఏను పునర్ వ్యవస్థీకరించాలని ఆ పిటీషన్‌లో కోరింది. సుప్రీం రిటైర్డ్ జడ్జితో కలిపి ఏర్పాటు చేసిన జ్యుడిషియల్ కమిటీ నేతృత్వంలో నీట్ యూజీ 2026 రీ-ఎగ్జామ్‌ను నిర్వహించాలని ఎఫ్ఏఐఎంఏ డిమాండ్ చేసింది. ప్రశ్నాపత్రాలను డిజిటల్ లాకింగ్ చేయాలని పిటీషన్‌లో కోరారు. లోపాలను గుర్తించేందుకు సెంటర్ వైజ్ ఫలితాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. యునైటెడ్ డాక్టర్స్ ఫ్రంట్ మరో పిటీషన్ దాఖలు చేసింది. ఎన్టీఏ సంఘాన్ని సంపూర్ణంగా రద్దు చేయాలని కోరారు. పార్లమెంట్ చట్టం ద్వార ఏర్పాటు




చేసిన నేషనల్ టెస్టింగ్ బాడీని ఏర్పాటు చేయాలని ఓ పిల్‌లో కోరారు. పేపర్ లీకేజీ ఘటనలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,1 5 ఉల్లంఘించినట్లు అవుతుందని పిటీషన్‌లో తెలిపారు. కే రాధాకృష్ణన్ కమిటీ చేసిన ప్రతిపాదిన సంస్కరణలను అమలు చేయలేదని పిటీషన్‌లో పేర్కొన్నారు.

# రైతులను అడ్డంపెట్టి..

## భాజపా, బీఆర్ఎస్ డ్రామాలు: ఆది శ్రీనివాస్



తెలుగు గళం : రాష్ట్రంలో పండిన ధాన్యమంతా ప్రభుత్వం తప్పక కొనుగోలు చేస్తుందని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. లారీల కొరత వల్ల ధాన్యం తరలింపు ఆలస్యం అవుతోందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "లారీల కొరత సమస్యను అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇసుక లారీలు, ట్రాక్టర్లను కూడా ధాన్యం తరలింపు కోసం వాడుతున్నాం. ఈలోపు వర్షం పడి ధాన్యం తడిసినా.. ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. ధాన్యం తడిసి రంగు మారినా.. కొనుగోలు చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లపై బీఆర్ఎస్, భాజపా నాటకాలు ఆడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం 52 లక్షల టన్నులనే కొనుగోలు చేస్తామని చెప్పింది.

ధాన్యం కొనుగోళ్ల గురించి మాట్లాడే హక్కు భాజపా నేతలకు లేదు. రాష్ట్రంలో కోటి టన్నులకు పైగా ధాన్యం దిగుబడి వచ్చింది. కేంద్రం మాత్రం 52 లక్షల టన్నులకు మాత్రమే మద్దతు ధర చెల్లిస్తామని చెప్పింది. రాష్ట్రంలో మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని భాజపా నేతలు కేంద్రానికి చెప్పాలి. కేంద్రం కొనకపోయినా.. మొత్తం ధాన్యాన్ని రాష్ట్రం కొనుగోలు చేస్తోంది. కేంద్రం మద్దతు ధర ఇవ్వకపోయినా మరో 70 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తోంది. రైతులను అడ్డం పెట్టుకొని భాజపా, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు చేస్తోంది" అని ఆది శ్రీనివాస్ విమర్శించారు.

# 30 వేల అడుగుల ఎత్తులో విమానం.. పైలట్‌కు గుండెపోటు



తెలుగు గళం : స్పెయిన్‌లోని టెనెరిఫ్ నుంచి బ్రిటన్‌లోని బర్మింగ్‌హామ్‌కు వెళ్తున్న జెట్ 2 విమానంలో తీవ్ర కలకలం రేగింది. సుమారు 30,000 అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్న సమయంలో ప్రధాన పైలట్‌కు గుండెపోటు వచ్చింది. దీంతో విమానాన్ని అత్యవసరంగా పోర్చుగల్‌లోని పోర్టో విమానాశ్రయంలో ల్యాండ్ చేశారు. ప్రమాద సమయంలో విమానంలో 220 మంది ప్రయాణికులు ఉన్నారు .

పైలట్ అస్వస్థతకు గురికావడంతో కో-పైలట్ వెంటనే విమానాన్ని నియంత్రించారు. ప్రధాన పైలట్‌కు గుండెపోటు రావడంతో క్యాబిన్ సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురై, విమానంలో ఎవరైనా డాక్టర్లు, వైద్య శిక్షణ పొందినవారు ఉన్నారా అంటూ సహాయం కోరినట్లు ప్రయాణికులు తెలిపారు. అత్యవసర ల్యాండింగ్ కోసం విమానాన్ని వేగంగా కిందికి దించడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. చిన్నపిల్లలు ఏడవడం, లైట్లు ఫ్లాష్ అవ్వడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

చివరకు విమానం పోర్టోలో సురక్షితంగా ల్యాండ్ అయింది. వెంటనే అత్యవసర వైద్య సిబ్బంది విమానంలోకి వెళ్లి పైలట్‌కు చికిత్స అందించి ఆసుపత్రికి తరలించారు. ఘటన అనంతరం ప్రయాణికులు దాదాపు 13 గంటల పాటు పోర్చుగల్‌లోనే చిక్కుకుపోయారు. అనంతరం మరో పైలట్ అందుబాటులోకి వచ్చిన తర్వాత విమానం బర్మింగ్‌హామ్‌కు బయలుదేరింది.

# బహిరంగ నమాజ్, జంతుబలి నిషేధం.. సీఎం యోగి కీలక ఆదేశాలు



తెలుగు గళం : దేశవ్యాప్తంగా బక్రీద్(ఈద్ అల్ అధా) వేడుకలకు సన్నాహాలు జరుగుతున్న వేళ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడేందుకు సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. బక్రీద్ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో నమాజ్‌ల నిర్వహణ, జంతుబలిని అనుమతించబోమని స్పష్టం చేశారు.

ఈ మేరకు లక్నో లో సోమవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులకు సీఎం యోగి పలు సూచనలు చేశారు. ప్రార్థనలు కేవలం మసీదులు, ఈద్గాహ్‌ల పరిధిలోనే జరగాలని.. రోడ్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో అనుమతి ఉండదని తెలిపారు. ఒకవేళ అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే పరిస్థితి ఉంటే షిఫ్టుల్లో నమాజ్ నిర్వహించాలని సూచించారు. అలాగే.. జంతుబలి విషయంలోనూ కఠిన నిబంధనలు అమలు చేయాలని యోగి సర్కార్ నిర్ణయించింది. బహిరంగ ప్రదేశాల్లో కుర్బానీ పూర్తిగా నిషేధమని, ప్రభుత్వం నిషేధించిన జంతువులను బలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. కుర్బానీ అనంతరం కూడా పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, సరైన పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించింది.

బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖను అప్రమత్తం చేశారు సీఎం యోగి. రాష్ట్రంలోని సున్నిత ప్రాంతాలు, ఈద్గాహ్‌లు, మసీదుల వద్ద అదనపు భద్రతా బలగాలను మోహరించాలని ఆదేశించారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అల్లర్లకు ప్రేరేపించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని పేర్కొన్నారు.

**బక్రీద్ సందర్భంగా సీఎం యోగి జారీచేసిన 10 కీలక ఆదేశాలివే..**

మసీదు ఆవరణలోనే నమాజ్ నిర్వహించాలి.
ఎట్టి పరిస్థితుల్లోనూ బహిరంగ ప్రదేశాల్లో ప్రార్థనలు చేయరాదు.
ప్రార్థనల కోసం రహదారులను అడ్డుకోకూడదు.
జనం ఎక్కువగా ఉంటే, ప్రార్థనలను విడతల వారీగా నిర్వహించాలి.
బహిరంగ ప్రదేశాలలో ఏ రూపంలోనూ జంతుబలి జరగరాదు.
నిషేధిత జంతువుల బలి పూర్తిగా నిషేధించాలి.
జంతు బలుల తర్వాత పరిశుభ్రత పాటించాలి.
అల్లర్లు సృష్టించే వారిపై అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలి.
ఈద్గాహ్‌ల వద్ద పోలీస్ బలగాలు మోహరించాలి.
సున్నితమైన ప్రాంతాలలో సీసీటీవీ కెమెరాలు, డ్రోన్‌లతో నిఘా చేపట్టాలి.

# శామీర్ పేట్ వద్ద కంటైనర్ లారీని ఢీకొట్టిన డీసీఎం..



తెలుగు గళం : హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ కంటైనర్ లారీ శామీర్ పేట్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై ఆగి ఉండగా.. వెనుక నుండి వచ్చిన డీసీఎం ఆ లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో డీసీఎంలో ఉన్న ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి.

సమాచారమందుకున్న శామీర్ పేట్ పోలీసులు డీసీఎంలో ఇరుక్కుని గాయాలపాలైన వ్యక్తిని స్థానికుల సాయంతో బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో ఔటర్‌రింగ్ రోడ్డుపై వాహన రాకపోకలు స్తంభించి ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు ట్రాఫిక్ జామ్‌ను క్లియర్ చేస్తున్నారు. ఘటన జరిగిన సమయంలో సమీపంలో వేరే వాహనాలేమీ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్టు తెలుస్తోంది.

# వీధి కుక్కల దాడిలో మహిళ మృతి



తెలుగు గళం : లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో సోమవారం కుక్క కాటుకి ఎం.రాములమ్మ(40) మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. చేతకొండలో ఎస్సీ కాలనీలో నివాసముంటున్న రాములమ్మపై సోమవారం వీధి కుక్కలు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాయి. ఈ దాడిలో రాములమ్మకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో రాములమ్మ మృతి చెందింది. ఈ సంఘటనతో గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. గత కొంతకాలంగా వీధి కుక్కలు పలువురు చిన్నారులు, పెద్దవాళ్లపై దాడులు చేస్తున్నా అధికారులు, పంచాయతీ పాలకవర్గం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.



## మెర్సీ వృద్ధుల శరణాలయంలో స్టెల్లా జన్మదిన వేడుకలు”

### వృద్ధుల శరణాలయానికి నిత్యావసరాలు పంపిణి చేసిన జర్నలిస్ట్ బోయ ప్రసాద్”



వేంసూరు,మే 25(తెలుగు గళం) న్యూస్: మానవసేవే మాధవసేవంటూ అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రజా జ్యోతి విలేఖరి బోయ ప్రసాదు ఈరోజు తన రెండవ కూతురు జన్మదిన వేడుకలు సందర్భంగా మెర్సీ వృద్ధుల శరణాలయం వేంసూర్ వారికి రైస్ కూరగాయలు సరుకులు సరఫరా చేశారు

తన కూతురు జన్మదిన వేడుకలు బాహటంగా వృధా ఖర్చు చేయడం కంటే ఆసరాగా వృద్ధులకు కొంత మట్టుకు మనం చేయూతనిచ్చగలిగితే అది దేవునికి సంతోషి పెట్టేది అని ఆలోచనతో తను ఈరోజు వృద్ధుల శరణలయంకు ఒక నెల సరిపోను సరుకులు పంపిణీ చేశారు వృద్ధులు చిన్నపిల్లలతో సమానం వారికి ఆసరాగా ఉండటం మానవత్వం కలిగిన మనుషులు యొక్క ధర్మం అంటూ తన చేస్తున్న ఈ పనిని అనేకులకు ఆదర్శంగా మారివేంసూరు వృద్ధాశ్రంలో ఏ తోడు లేనటువంటి వారికి సహాయం చేయటానికి ముందుకు వచ్చారు అనేకమంది దాతలు రావాలని ఆయన ప్రేమతో కోరుతున్నా అంటూ చెప్పారు.

## క్రికెట్ క్రీడోత్సవాలలో విజేత లకు బహుమతులు అందజేసిన మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు





తెలుగు గళం న్యూస్,ఐనవోలు / మే 25 : హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో నిర్వహించిన క్రికెట్ క్రీడోత్సవాలు ఉత్సాహభరితంగా ముగిశాయి. టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు విజేత జట్లకు నగదు బహుమతులు అందజేసి అభినందించారు. విన్నర్స్ జట్టుకు రూ.25,000, రన్నర్స్ జట్టుకు రూ.10,000, ప్రోత్సాహక బహుమతిగా రూ.5,000 నగదు బహుమతులు ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమన్నారు. గతంలో ఐనవోలులో మల్లికార్జున టీమ్ క్రీడా రంగంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని, అప్పట్లో యువ క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా గ్రామంలో క్రీడా చైతన్యం పెరిగిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో నేటి యువత క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగడం ఆనందదాయకమని పేర్కొన్నారు.క్రీడలు కేవలం వినోదానికే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని, విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబర్చి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలన్నారు.

## ఎస్‌బి ఏసీపీ జితేందర్ రెడ్డిని కలిసిన అహ్మదీయ ముస్లిం ప్రతినిధులు




తెలుగు గళం న్యూస్ వరంగల్, మే 25

అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ వరంగల్ జిల్లా ప్రతినిధుల బృందం సోమవారం స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) ఏసీపీ ఎం. జితేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది.

ఈ సందర్భంగా కమ్యూనిటీ ప్రతినిధులు తమ సంస్థ లక్ష్యాలను, సేవా కార్యక్రమాలను ఏసీపీకి వివరించారు. అనంతరం అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ అంతర్జాతీయ అధినేత మిర్జా మస్రూర్ రచించిన 'ప్రపంచ సంక్షోభం మరియు శాంతి మార్గం' అనే గ్రంథాన్ని ఆయనకు బహూకరించారు.

దుష్ప్రచారంపై సీపీకి ఫిర్యాదు

ఈ సందర్భంగా అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ జిల్లా అధ్యక్షుడు ముహమ్మద్ యాకూబ్ పాషా మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా తమ కమ్యూనిటీకి వ్యతిరేకంగా 'ఖత్మే నబువ్వత్' అనే సంస్థకు చెందిన కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా, ప్రణాళికాబద్ధంగా దుష్ప్రచారం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతియుత వాతావరణానికి విఘాతం కలిగిస్తున్న సదరు సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వరంగల్ పోలీస్ కమిషనర్ (సీపీ) సన్‌ప్రీత్ సింగ్‌కు ఇప్పటికే రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.సీపీకి సమర్పించిన ఫిర్యాదు పత్రాల ప్రతిని (కాపీ) ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డికి ప్రతినిధుల బృందం అందజేసింది. తమ కమ్యూనిటీ భద్రతను, హక్కులను కాపాడాలని వారు కోరారు.

పూర్తి విచారణ జరుపుతాం-ఏసీపీ జితేందర్ రెడ్డి

అహ్మదీయ ప్రతినిధుల నుంచి ఫిర్యాదు పత్రాలను స్వీకరించిన స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ఎం. జితేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ వ్యవహారంపై త్వరలోనే పూర్తిస్థాయి విచారణ చేపట్టి, నివేదికను గౌరవనీయ పోలీస్ కమిషనర్‌కు సమర్పిస్తామని ఆయన ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీకి చెందిన జిల్లా ఉపాధ్యక్షుడు ముహమ్మద్ సలీం,పట్టణ మిషనరీ ఇంచార్జీ మౌల్వీ అయాన్ పాషా,పలువురు ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా ఉన్నత పాఠశాల మెర్లపాలెంలో విద్యార్థుల చేరికలపై ప్రత్యేక క్యాంపెయిన్




రావులపాలెం(తెలుగు గళం)మే 25 : విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు ఆర్.వి.వి సత్యనారాయణ. మెర్లపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం, డిజిటల్ బోధన వంటి సౌకర్యాల గురించి వివరించారు. ప్రతి చిన్నారికి విద్య హక్కు అని, సమీప ప్రభుత్వ పాఠశాలలోనే ఉత్తమ విద్య లభిస్తుందని గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ . క్యాంపెయిన్‌లో భాగంగా విద్యార్థులను పాఠశాలలో చేరదీసేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.గ్రామ పెద్దలు కూడా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ముందుకు వచ్చారు.

## వెంకటగిరి నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి శ్రీకారం

### డక్కిలి మండలం సంగనపల్లిలో యం.యస్.యం

### ఈ పార్కుకు శంకుస్థాపన చేసిన తిరుపతి జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే శ్రీ కురుగొండ్ల రామకృష్ణ

ఉమ్మడి నెల్లూరు జిల్లా డక్కిలి(తెలుగు గళం):-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన “175 యం.యస్.యం.ఈ. పార్కుల” కార్యక్రమంలో భాగంగా, డక్కిలి మండలం సంగనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నూతనయం.యస్.యం.ఈ. పార్కు అనగా (సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల పార్కు) నిర్మాణానికి సోమవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది.

ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ మరియు వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ముఖ్య అతిథిలుగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ పలు కీలక విషయాలను వెల్లడించారు:

స్థానికులకే ఉద్యోగ అవకాశాలు: ఈ యం.యస్.యం.ఈ.పార్కు ద్వారా సంగనపల్లి మరియు చుట్టుపక్కల గ్రామాల యువతకు 200 నుండి 400 వరకు నేరుగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. స్థానికంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదివిన వారికి ఉద్యోగాల్లో మొదటి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి లక్ష్యం:

రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి, నిరుద్యోగ నిర్మూలన చేసి, పేదరికం లేని రాష్ట్రాన్ని నిర్మించాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ముఖ్య ఉద్దేశమని ఆయన కొనియాడారు.




నవోదయ స్కూల్ పై స్పష్టత: MSME పార్కు వస్తే నవోదయ స్కూల్ రాదంటూ ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఇక్కడ అందుబాటులో ఉన్న 37 ఎకరాల స్థలంలో, 15 ఎకరాలు పరిశ్రమలకు కేటాయించామని, మిగిలిన 20 ఎకరాల్లో ఖచ్చితంగా నవోదయ పాఠశాలను కూడా స్థాపిస్తామని హామీ ఇచ్చారు. విద్యా, ఉపాధి రెండూ ఈ ప్రాంతానికి అందుతాయని స్పష్టం చేశారు. అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు.

చెరువుల అభివృద్ధి: నియోజకవర్గంలోని డక్కిలి, బాలయపల్లి, వేంకటగిరి మండలాల్లో ఉన్న చెరువుల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 20 కోట్లు కేటాయించిందని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీవో, మండల అధికారులు, పలువురు ప్రభుత్వ అధికారులు, ఏపీఐఐసీ అధికారులు, AMC చైర్మన్, PACS చైర్మన్లు, మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## గ్రే హౌండ్స్ సేవలు ప్రశంసనీయం.



అమరావతి,మే 25(తెలుగు గళం): రాష్ట్ర పోలీస్ విభాగంలో గ్రేహౌండ్స్ కు అత్యంత ప్రముఖమైన స్థానం ఉందని రాష్ట్ర హోం మంత్రి అనిత అన్నారు. గ్రేహౌండ్స్ విభాగాన్ని సందర్శించి, పనితీరుని సమీక్ష నిర్వహించారు. ప్రశాంత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భద్రతా దళాలు ఎల్లప్పుడూ అత్యున్నత అప్రమత్తతతో ఉండాలని, కార్యాచరణ పరంగా గరిష్ఠ స్థాయి అప్రమత్తతను కొనసాగించాలని సూచించారు. మావోయిస్టు గ్రూపులు ఆంధ్రప్రదేశ్లో ఆకస్మిక దాడులకు పాల్పడిన చరిత్ర కలిగి ఉన్నాయని పేర్కొంటూ, ఏ స్థాయిలోనూ నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు.

గ్రేహౌండ్స్ దళం నిర్వహిస్తున్న అత్యున్నత స్థాయి శిక్షణ, కార్యాచరణ సిద్ధత, క్రమశిక్షణ మరియు వృత్తి నైపుణ్యాలను మంత్రి అభినందించారు. సంస్థ తన కార్యాచరణ సామర్థ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ, కమాండోలకు ప్రపంచ స్థాయి శిక్షణా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నందుకు ప్రశంసించారు.

## సైదాపురం మండల సమస్యలపై గ్రీవెన్స్‌లో జనసేన వినతి

### అధిక బరువు లారీలపై చర్యలు తీసుకోవాలి

### రైతులకు పట్టా పాసుపుస్తకాలు అందించాలి: జనసేన సీనియర్ నాయకులు చింతలపల్లి రవీంద్రనాథ్

నెల్లూరు జిల్లా సైదాపురం(తెలుగు గళం):-నెల్లూరు జిల్లాసైదాపురం మండలంలోని రహదారుల దుస్థితికి కారణమవుతున్న, నిబంధనలకు విరుద్ధంగా అధిక టన్నేజీతో తిరుగుతున్న టిప్పర్లు, వ్యాగన్లు, మైనింగ్ లారీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ సైదాపురం మండల సీనియర్ నాయకులు చింతలపల్లి రవీంద్రనాథ్, ఊస ప్రసన్నల ఆధ్వర్యంలో నాయకులు సోమవారం గ్రీవెన్స్‌లో అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్, ఎంపీడీవో, ఎస్ఐలకు సమస్యను వివరిస్తూ... నిబంధనలకు విరుద్ధంగా అధిక బరువుతో ప్రయాణిస్తున్న మైనింగ్ లారీల వల్ల మండలంలోని రోడ్లు పూర్తిగా ఛిద్రమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాళ్లతో వెళ్లే లారీలు, టిప్పర్లు కనీసం టార్పాలిన్ పట్టాలు కూడా కట్టకుండా రాకపోకలు సాగిస్తున్నాయని, వీటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం మండలంలోని పలు ఇతర ప్రజా సమస్యలపై కూడా తహశీల్దార్‌కు వినతిపత్రాలు సమర్పించారు. కట్టుబడిపల్లి, రాగన రామాపురం గ్రామాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే చారిత్రాత్మక గ్రామమైన కలిచేడులోని 1100 ఎకరాలకు సంబంధించి దాదాపు 500 మంది రైతులకు పట్టా పాసుపుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు. సదరు భూములు 22-ఏ (నిషేధిత జాబితా)లో లేకపోయినప్పటికీ ఆపి ఉంచిన వన్-బి, అడంగళ్‌లను తక్షణమే పునరుద్ధరించి రైతులకు న్యాయం చేయాలని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు.ఇదే క్రమంలో సైదాపురం మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పి. దుర్గాప్రసాద్‌ను జనసేన మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి స్వాగతం మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు చింతలపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ..... కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. గత 2024 మే 11వ తేదీన సైదాపురం ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థి విజయం కోసం జనసేన శ్రేణులు ఎంతో కృషి చేశాయని గుర్తుచేశారు. రానున్న కొద్ది రోజుల్లో జనసేన అధిష్ఠానం జిల్లా, మండల పార్టీ అధ్యక్షులను ప్రకటించబోతోందని, ఇందుకోసం బూత్ కమిటీలు, గ్రామ కమిటీల ఏర్పాటుకు జనసేన శ్రేణులంతా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన మైనార్టీ నాయకుడు షేక్ షరీఫ్, నాయకులు కడివేటి పెరుమాళ్ స్వామి, కడివేటి శ్రీధర్, సింగంశెట్టి శివ, నల్లమంగళ వివేక్, మంగపతి శ్రీను, మంగపతి పెంచలయ్య, మంగపతి అనిల్, బాలు పవన్ తదితరులు పాల్గొన్నారు.



## నా తల్లిదండ్రులకు రక్షణ కల్పించండి

### : గేయ రచయిత అనంత శ్రీరామ్




తెలుగు గళం: గేయ రచయిత అనంత శ్రీరామ్ తన తండ్రితో కలిసి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టరేట్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. యలమంచిలి మండలం దొడ్డిపట్లలో ఉన్న ఉమ్మడి స్థలాన్ని తమ అనుమతి లేకుండానే వేరొకరు రిజిస్ట్రేషన్ చేసుకున్నారంటూ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి లిఖితపూర్వక వినతిపత్రం అందజేశారు. కోర్టు వివాదంలో ఉన్న ఉమ్మడి స్థలంలో అక్రమంగా చొరబడ్డారని, లారీలతో మెటీరియల్ దించారని పేర్కొన్నారు. వృద్ధులైన తమ తల్లిదండ్రులను మానసిక క్షోభకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అనంత శ్రీరామ్ కోరారు. ప్రాణాలకు ఎలాంటి హాని కలగకుండా రక్షణ కల్పించాలని తన తండ్రి తరపున విజ్ఞప్తి చేశారు.

# 'వీరభద్రుడు' ఎఫెక్ట్

## 'విశ్వనాథ్ అండ్ సన్స్'కు భారీ డిమాండ్



సూర్య తాజాగా నటించిన చిత్రం 'కరుప్పు'. ఇందులో త్రిష హీరోయిన్‌గా నటించగా, ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించారు. ఈ సినిమాను తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదల చేశారు. విడుదలైన మొదటి రోజే ఈ సినిమాకు రెండు తెలుగు రాష్ట్రాల్లో మంచి టాక్ లభించింది. దీంతో టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ మంచి కలెక్షన్లను రాబడుతుంది. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం రాయలసీమ మినహా ఆంధ్ర ఏరియాలో 'వీరభద్రుడు' సినిమాను మూడు కోట్ల రేషియోలో అడ్వాన్సులపై ఇచ్చినట్లయితే, దాదాపు 6 కోట్ల వరకు వసూళ్లు సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయని సమాచారం. దీంతో ప్రస్తుతం సూర్య నటిస్తున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాపై క్రేజ్ పెరిగినట్లు తెలుస్తోంది.

'వీరభద్రుడు' తమిళ డబ్బింగ్ సినిమా అయినప్పటికీ మంచి టాక్ రావడంతో భారీ కలెక్షన్ల దిశగా దూసుకెళ్తోంది. ఇక సూర్య నటిస్తున్న తొలి తెలుగు చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్'. ఈ సినిమాకు వరుస విజయాలతో జోష్‌లో ఉన్న వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్నాడు. నాగ వంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దీంతో రాయలసీమ మినహా ఆంధ్ర ఏరియాకు ఈ సినిమా మేకర్స్ 10 నుంచి 12 కోట్ల ఎన్‌ఆర్‌ఏ రేటు చెబుతున్నట్లు సమాచారం. ఇలా 'వీరభద్రుడు' సినిమా ప్రభావంతో 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాకు డిమాండ్ పెరిగినట్లు సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక ఈ చిత్రంలో మమితా బైజు, రవీనా టాండన్, రాధికా శరత్‌కుమార్ కీలక పాత్రల్లో కనిపించనుండగా జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

# చిరంజీవితో ముగిసిన ఎగ్జిబిటర్ల సమావేశం





పెద్ది సినిమా నుంచే తమకు పర్సంటేజి విధానాన్ని అమలు చేసే విషయంపై.. చర్చించేందుకు తెలంగాణ ఎగ్జిబిటర్ల అసోసియేషన్ మెగాస్టార్ చిరంజీవితో భేటీ అయింది. ఈ భేటీలో పర్సంటేజి విధానంతో పాటు సింగిల్ స్క్రీన్ థియేటర్లు, రెంటల్ విధానంలో తాము చూస్తున్న నష్టాలను గురించి అసోసియేషన్ చర్చించింది. అలాగే పర్సంటేజిపై తమ నిర్ణయాలను ఫిలిం చాంబర్ అధ్యక్షుడు సురేష్ బాబు, కేఎల్ నారాయణ, నిర్మాత దిల్ రాజు చిరంజీవికి వివరించారు. దాదాపు గంట సమయంపాటు ఈ సమావేశం కొనసాగింది. సమావేశం ముగిసిన అనంతరం చిరంజీవి గిల్డ్ నిర్మాతలకు ఫోన్ కాల్ చేసి పిలిచారు. కాసేపటిలో గిల్డ్ నిర్మాతలంతా చిరంజీవి ఇంటికి చేరుకుని, ఆయనతో సమావేశం కానున్నారు. ఎగ్జిబిటర్ల సమావేశం ముగిసిన తర్వాత.. నిర్మాత దిల్ రాజు మీడియాతో మాట్లాడారు. చిరంజీవితో సమావేశం అనంతరం ఎగ్జిబిటర్లంతా సంతోషంగా ఉన్నామని, ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇండస్ట్రీకి సంబంధించిన సమస్యను ఆయన అర్థం చేసుకున్నారని, రెండ్రోజుల్లో ఎగ్జిబిటర్ల సమస్యకు ఫుల్ స్టాప్ పెట్టేలా నిర్ణయం వెల్లడిస్తానని చిరంజీవి హామీ ఇచ్చారని దిల్ రాజు చెప్పారు. ఎగ్జిబిటర్ల డిమాండ్లపై ఫిలిం చాంబర్ ఇప్పటికే ఒక కమిటీ వేసిందని, ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టును చిరంజీవి తెప్పించుకుంటారని తెలిపారు. మరోవైపు రేపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో సినీ నిర్మాతలు భేటీ కానున్నారు. చిత్ర పరిశ్రమలో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించడంతో పాటు.. పర్సంటేజీ విధానంపై కూడా చర్చించనున్నారు. ఇటీవలే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చిత్రపరిశ్రమ ఉనికిపై కీలక వ్యాఖ్యలు చేయగా.. పవన్ తో నిర్మాతలు సమావేశం కానుండటం చర్చనీయాంశంగా మారింది.



# జాన్వీ చూపంతా సౌత్‌పైనే

శ్రీదేవి, బోనీ కపూర్‌ల ముద్దుల కూతురు జాన్వీ కపూర్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. హిందీ సినిమాల ద్వారా కెరీర్‌ను ప్రారంభించిన జాన్వీ అక్కడ మంచి గుర్తింపు సంపాదించుకున్న తర్వాత సౌత్ సినిమాల్లో నటించేందుకు ఆసక్తి చూపించింది. అందులో భాగంగా 'దేవర పార్ట్ 1' చిత్రంతో సౌత్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ మంచి విజయం సాధించడంతో ఆమెకు సౌత్‌లో కూడా మంచి గుర్తింపు లభించింది. తాజాగా ఈమె 'పెద్ది' అనే మరో తెలుగు సినిమాలో హీరోయిన్‌గా నటించింది.

ఈ సినిమా మరికొంత కాలంలో విడుదల కానుంది. ఇక తాజాగా ధ్రువ్ విక్రమ్ హీరోగా తెరకెక్కనున్న ఓ కోలీవుడ్ చిత్రానికి కూడా జాన్వీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ వార్తతో బాలీవుడ్ కంటే సౌత్ సినిమాలపైనే జాన్వీ ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక జాన్వీ నటించిన 'పెద్ది' సినిమా మంచి విజయం సాధిస్తే ఆమెకు సౌత్ ఇండస్ట్రీ నుంచి మరిన్ని భారీ అవకాశాలు రావడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# జననాయగన్


## రిలీజ్ డేట్ ప్రకటించిన టీమ్



కోలీవుడ్ స్టార్ దళపతి విజయ్ నటించిన 'జననాయగన్' చిత్రం విడుదలకు ఎట్టకేలకు విముక్తి కలిగింది. ఆయన తన రాజకీయ రంగ ప్రవేశానికి ముందు నటించిన ఈ చిత్రం రిలీజ్‌కు సెన్సార్ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. దీంతో సెన్సార్ సర్టిఫికెట్ రాకపోవడంతో షూటింగ్ పూర్తైనప్పటికీ రిలీజ్‌కు మాత్రం నోచుకోలేదు. అంతే కాకుండా.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయ్ అత్యధిక మెజారిటీతో తమిళనాడు సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటికీ ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ చేయకపోవడంతో ఫ్యాన్స్ తీవ్ర నిరుత్సాహం వ్యక్తం చేశారు.

ఈ క్రమంలోనే ఎట్టకేలకు జననాయగన్ సినిమా రిలీజ్‌కు ముహూర్తం ఖాయం అయిందంటూ అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మేరకు ఓ సరికొత్త పోస్టర్‌ను షేర్ చేస్తూ.. 'కష్టాలు, సవాళ్లను అధిగమించి, చివరకు వచ్చేశాం.. జననాయగన్ జూన్ 19, 2026 గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధం అయింది.. నాయకుడు వచ్చేశాడు' అంటూ తెలిపారు. ప్రజెంట్ ఈ పోస్టర్ వైరల్ అవుతుండగా.. పండుగ చేసుకుంటున్నారు ఫ్యాన్స్. కాగా.. ఈ చిత్రానికి హెచ్. వినోద్ దర్శకత్వం వహిస్తున్నాడు.

# హైదరాబాద్ లో మరో గెస్ట్ హౌస్



రెబల్ స్టార్ ప్రభాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కృష్ణం రాజు వారసత్వాన్ని అందిపుచ్చుకొని ఇండస్ట్రీలో అడుగుపెట్టిన రెబల్ స్టార్ ప్రభాస్.. తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. పాన్ ఇండియా స్టార్ హీరోగా ఎదిగి... దూసుకు వెళ్తున్నారు. కోట్లల్లో రెమ్యూనరేషన్ తీసుకుంటూ సక్సెస్ హీరోగా రఫ్ఫాడిస్తున్నారు. అయితే అలాంటి రెబల్ స్టార్ ప్రభాస్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో తన డ్రీమ్ హౌస్ నిర్మించుకునేందుకు ప్రభాస్ నిర్ణయం తీసుకున్నట్లు టాక్ నడుస్తోంది.

ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో డ్రీమ్ హౌస్ కు ప్లాన్

రెండు సంవత్సరాల కిందట కొన్న ల్యాండ్ లో పనులు ప్రారంభించేందుకు ప్రభాస్ సిద్ధమయ్యారట. ఆయనకు రాయ దుర్గంలో గెస్ట్ హౌస్ ఇప్పటికే ఉంది. ఇటీవల ఆ ఏరియా చాలా బిజీగా మారిపోయింది. ఈ తరుణంలో మరో మ్యాన్షన్ కట్టు కోవాలని ప్రభాస్ డిసైడ్ అయ్యారట. ఈ మేరకు టాలీవుడ్ సర్కిల్స్ లో ఓ న్యూస్ వైరల్ గా మారింది. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో హైదరాబాద్ మహా నగరం చుట్టు పక్కల వ్యవసాయ భూములను కూడా ప్రభాస్ కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.